RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:73 WEDNESDAY,AUGUST12,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :73 బుధవారం, ఆగష్టు 12, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేను అమ్ముడుపోలేదు..



**ఆ దౌర్భాగ్యుల వల్లే పార్టీ మారాను: పోచారం శ్రీనివాస్ రెడ్డి..!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తాను పదవుల కోసమో లేదా డబ్బుల కోసమో పార్టీ మారలేదని, కేవలం కొందరు దౌర్భాగ్యుల వైఖరి వల్లే పార్టీ మారాల్సి వచ్చిందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. 2

## మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలి

**పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి**

తెలంగాణ పత్రిక : హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో మిగతా2లో






## తెలంగాణలో బీజేపీ కమల వికాసం సాధ్యమేనా?

- అగ్రనేతల ఐక్యత, కేంద్రం వ్యూహాత్మక అడుగులు..!
- కేంద్రం పక్కా వ్యూహం: తెలంగాణపై ప్రత్యేక దృష్టి
- అంతా ఒక్కటవుతున్న సీనియర్ నాయకులు: ఊపందుకున్న ఐక్యత
- అధికారంలోకి రావడానికి ఉన్న అనుకూలతలు సవాళ్లు అధిగమించాల్సిన అంశాలు
- తెలంగాణలో కమల వ్యూహం ఫలిస్తుందా?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాజకీయ యవనికపై కమల దళం పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా కేంద్ర అధిష్ఠానం వేస్తున్న పావులు, రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. మిగతా2లో



## భారీ పెట్టుబడులే లక్ష్యం

**వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక**

## ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్’..

**సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**గతేడాది వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం**

**వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక**

తెలంగాణ పత్రిక: తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబరులో ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్’ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడులు, మిగతా2లో




## ప్రధాని మోదీకి వచ్చిన కానుకల వేలం

**ఎన్ని కోట్లు వచ్చాయి.. ఆ డబ్బుతో ఏం చేస్తున్నారు.?**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివిధ సందర్భాల్లో అందే కానుకలు, స్మృతిచిహ్నాలు ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారాయి. ప్రధాని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నప్పు డు, వివిధ సంస్థలు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు, ఇతర ప్రతి నిధులు ఆయనకు అనేక రకాల బహుమతులు, మెమెంటోలు అందజేస్తుంటారు. వీటిని కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఇ-వేలం నిర్వహించి విక్రయిస్తోంది. ఈ వేలాల ద్వారా ఇప్పటివరకు రూ.52 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు కేంద్రం వెల్లడించిందిభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివిధ సందర్భాల్లో అందే కానుకలు, స్మృతిచిహ్నాలు ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారాయి. ప్రధాని మిగతా2లో

## POB రిజిస్ట్రేషన్లను గుడ్డిగా తిరస్కరించొద్దు



**దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి**

**దరఖాస్తులను నేరుగా కలెక్టర్లకు పంపాలి**

తెలంగాణ పత్రిక: నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మాటిచ్చారు. మంగళవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టర్లతో మంత్రి మిగతా2లో

## తెలంగాణ ప్రభుత్వంతో యామ్జెన్ ఎంఓయూ



తెలంగాణ పత్రిక: జీనోమ్ వ్యాలీలో ‘యామ్జెన్’ అత్యాధునిక పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో యామ్జెన్ ఎంఓయూ కుదుర్చుకుంది. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాల విస్తరణకు యామ్జెన్ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. జీనోమ్ వ్యాలీలో భారీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు కానుందని తెలిపారు. దీని ద్వారా స్థానిక మిగతా2లో

## భక్తి శ్రద్ధలతో ఉజ్జయినీ మహాకాళికి మారు బోనం

**హాజరైన మంత్రి కొండ సురేఖ**



బేగంపేట ఆగస్టు 11: సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి మారు బోనం కార్యక్రమం మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాఢ బోనాల జాతర నిర్వహించిన తరువాత పండుగ ముగింపుగా కృతజ్ఞతగా ఆలయ మిగతా2లో

## పింగళి వెంకయ్యకు ఇచ్చే నిజమైన గౌరవం భారతరత్న మాత్రమే



- భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్య అన్న వీహెచ్
- భారతరత్న ఇవ్వడం ద్వారానే ఆయనకు నిజమైన గౌరవం లభిస్తుందని వ్యాఖ్య
- పింగళి సేవలను మోదీ ఎందుకు విస్మరిస్తున్నారో అని ప్రశ్న 2

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం 2

ఏడుగురు కూలీలు మృతి, ముగ్గురి పరిస్థితి విషమం..





## తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ స్కాం

**ఈ స్కాంపై విచారణ జరపాలి.. కాంగ్రెస్ అంటేనే కరప్షన్..**

తెలంగాణ పత్రిక: పీఎం సూర్యఘర్ పథకం కింద తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ కుంభకోణం జరిగిందని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. కేంద్రమ ంత్రి ప్రహ్లాద్ జోషికి మంగళవారం రఘునందన్ రావు ఢిల్లీలో ఫిర్యాదు చేశారు. 2లో

# 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'..

సాధించిన పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిం చారు. సదస్సు ద్వారా ప్రపంచస్థాయి పెట్టు బడులను తెలంగాణకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచిం చారు. గత ఏడాది సదస్సు తర్వాత తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతిపై వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని పెట్టుబడులు సాధించేలా కార్యాచరణ రూపొ ందించాలని సూచించారు. ఇదే సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్షించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్రో పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ భూసే కరణను పూర్తి చేసి విస్తరణ ప్రణాళికలను ఖరారు చేయాలని చెప్పారు. హైదరాబాద్ మెట్రోలో పెరు గుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశిం చారు. పాతబస్తీ మెట్రో మార్గంలో అనుసరించాల్సిన సాంకేతికతపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదించాలని సూచించారు.

## నేను అమ్ముడుపోలేదు..

తాను పదవుల కోసమో లేదా డబ్బుల కోసమో పార్టీ మారలేదని, కేవలం కొందరు దౌర్భాగ్యుల వైఖరి వల్లే పార్టీ మారాల్సి వచ్చిందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నేను ఎలాంటి ప్రలోభా లకు లొంగి అమ్ముడు పోలేదని, కేవలం బాన్సువాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని కాంక్షించే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మోసం చేసి పార్టీ మారడం తనకు అస్సలు ఇష్టం లేకపోయినా, నియో జకవర్గ ప్రయోజనాలు మరియు తప్పనిసరి పరిస్థితుల దృష్ట్యానే ఈ అడుగు వేశానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కాంగ్రెస్ జెండాను కాదని, కేవలం జాతీయ జెండాను మాత్రమే కప్పుకున్నానని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

# తెలంగాణలో బీజేపీ కమల వికాసం సాధ్యమేనా?

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందా అనే ప్రశ్నకు సమాధానం వెతికే క్రమంలో పార్టీలో కనిపిస్తున్న తాజా మార్పులు, సీనియర్ నాయకుల ఐక్యత, కేంద్రం ప్లానింగ్ కీలకమైన సూచికలుగా మారుతున్నాయి.

**కేంద్రం పక్కా వ్యూహం: తెలంగాణపై ప్రత్యేక దృష్టి**

దక్షిణాదిలో తెలంగాణను తమకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా బీజేపీ కేంద్ర నాయకత్వం భావిస్తోంది. ఇందుకోసం కేవలం సాధారణ ఎన్నికల ప్రచారాలకే పరిమితం కాకుండా వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా నేతృత్వంలో తెలంగాణకు ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధమైంది. ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేక పర్యవేక్షకులను నియమించి క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, నిధులను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు.

**అంతా ఒక్కటవుతున్న సీనియర్ నాయకులు: ఊపందుకున్న ఐక్యత**

గతంలో పార్టీలో వర్గపోరు ఉందనే వార్తలకు భిన్నంగా ఇప్పుడు తెలంగాణ బీజేపీలోని సీనియర్ నాయకులంతా ఒకే వేదికపైకి వస్తున్నారు. ఈటల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రఘునందన్ రావు ధర్మపురి అరవింద్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి కీలక నేతలందరూ విభేదాలను పక్కనబెట్టి పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నారు. విభేదాలు ఉన్న చోట కేంద్ర నాయకత్వం నేరుగా జోక్యం చేసుకుని నేతల మధ్య సమన్వయాన్ని పునరుద్ధరిస్తోంది. పాత, కొత్త నాయకుల కలయికతో పార్టీకి కొత్త ఊపిరి ఊదినట్లయింది.

**అధికారంలోకి రావడానికి ఉన్న అనుకూలతలు**

అధికార మార్పిడి తర్వాత ఏర్పడిన రాజకీయ శూన్యతను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి బీజేపీ ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఊపందుకుంటున్న పార్టీ కేడర్, భావజాలపరమైన పునాది పార్టీకి ప్రధాన బలంగా మారుతున్నాయి. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ సాధించిన విజయాలు బీజేపీకి గెలుపుపై నమ్మకాన్ని పెంచాయి.

**సవాళ్లు అధిగమించాల్సిన అంశాలు**

అధికార పీఠం దక్కించుకోవాలంటే బీజేపీ ముందు కొన్ని ప్రధాన సవాళ్లు కూడా ఉన్నాయి. పట్టణాలు, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో బలంగా ఉన్నప్పటికీ లోతైన గ్రామీణ ప్రాంతాల్లో బూత్ స్థాయి కమిటీలను మరింత బలోపేతం చేయాల్సి ఉంది. అన్ని నియోజకవర్గాల్లో బలమైన, గెలుపు గుర్రాలైన అభ్యర్థులను ఖరారు చేయడం అత్యంత కీలకం. కేవలం భావజాలమే కాకుండా రాష్ట్ర రైతులకు, యువతకు స్పష్టమైన హామీలు ఇస్తూ నమ్మకాన్ని గెలుచుకోవాలి.

**తెలంగాణలో కమల వ్యూహం ఫలిస్తుందా?**

కేంద్రం ఇస్తున్న దిశానిర్దేశం, సీనియర్ నేతలందరి ఐక్య పోరాటం, క్షేత్రస్థాయిలో పెరుగుతున్న బలం కలగలసి తెలంగాణలో బీజేపీని ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెడుతున్నాయి. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న కమలనాథులు ఈ ఊపును చివరి వరకు కాపాడుకుని ప్రజల నమ్మకాన్ని పూర్తిస్థాయిలో గెలుచుకోగలిగితే తెలంగాణలో కమల వికాసం జరగడం అసాధ్యమేమీ కాదు. రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ పరిణామాలు ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పనున్నాయి.

# POB రిజిస్ట్రేషన్లను గుడ్డిగా తిరస్కరించొద్దు

మంగళవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. కొత్తగా ఎలాంటి భూములను నిషేధిత జాబితాలో చేర్చలేదని స్పష్టం చేశారు. 22@/POB దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. భూ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ నెల 14వ తేదీలోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టేందుకే ఆన్‌లైన్ విధానం అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ల విచక్షణాధికారాలకు చెక్ పెడుతున్నామని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల ఆధారంగానే రిజిస్ట్రేషన్లపై నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు. దరఖాస్తులను ఇక తహసీల్దార్లకు కాకుండా నేరుగా కలెక్టర్లకు పంపాలని మంత్రి పొంగులేటి సూచించారు. POB రిజిస్ట్రేషన్లను గుడ్డిగా తిరస్కరించొద్దని ఆదేశించారు. తిరస్కరణకు కారణాలు తెలిపేందుకు మూడు రోజుల సమయం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదని స్పష్టం చేశారు. అర్హులకు అన్యాయం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్లకు ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మార్గదర్శకాలు జారీ చేశారు.

# తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ స్కాం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో 40 వేల ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ పెట్టే పేరుతో ఇంటికి రూ.50 వేల చొప్పున రూ.200 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. తెలంగాణలో జరుగు తున్న కుంభకోణాన్ని కేంద్రమంత్రికి వివరిం చానని అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు.

**ఈ స్కాంపై విచారణ జరపాలి..**

ఈ స్కాంపై విచారణ జరుపుతామని కేంద్రమంత్రి చెప్పారని రఘునందన్ రావు అన్నారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కొండారెడ్డిపల్లి మొత్తం సోలార్ ప్యానెల్స్ ఘనత కేంద్రప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని అన్నారు. డబ్బు కేంద్ర ప్రభుత్వానిది.. సోకు మాత్రం కాంగ్రెస్‌ది అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని తీసుకుంటూ కేంద్రం ఏమి చేయలేదని రేవంత్‌రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రెండు వందల యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామంటున్నారని అన్నారు.

**కాంగ్రెస్ అంటేనే కరప్షన్..**

కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని రఘునందన్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో ఓ ఎమ్మెల్యే వందల కోట్ల అప్పులు ఎలా తీరుస్తున్నారో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ అమలు పేరుతో కేంద్రప్రభుత్వ పథకాలను, నిధులను దారి మళ్లిస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వ సూర్యఘర్ పథకం అమలు చేయడానికి 40 వేల ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకం సబ్సిడీ నిధులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. రూ.1.36 లక్షలకు ప్రతి ఇంటిపైనా సోలార్ ప్లేట్లను పెట్టేందుకు ఒక కంపెనీ టెండర్ దక్కించుకుందని ప్రస్తావించారు. ఆ సంస్థ నుంచి మరో కంపెనీ ఇంటికి రూ.86 వేలతో సోలార్ ప్లేట్లు పెట్టే పనులు తీసుకుందని తెలిపారు. ఇక్కడ ఇంటికి రూ.50 వేలు ఎవరు తీసుకున్నారు.? అని రఘునందన్ రావు ప్రశ్నించారు.

# మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలి

ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## తెలంగాణ ప్రభుత్వంతో యామ్జెన్ ఎంఓయూ

దీని ద్వారా స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని వెల్లడించారు. ఇప్పటికే మూడు వేల ఉద్యోగులతో అతిపెద్ద జీసీసీని యామ్జెన్ ఏర్పాటు చేసిందని మంత్రి వ్యాఖ్యానించారు. లైఫ్ సైన్సెస్ రంగానికి తెలంగాణ కీలక గమ్యస్థానంగా మారుతోందని వివరించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు తెలంగాణ ప్రత్యేకత అని తెలిపారు. స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని యామ్జెన్ నిర్వాహకులకు సూచించారు. క్యాన్సర్, గుండె, ఎముకలు, అరుదైన వ్యాధులపై యామ్జెన్ పరిశోధనలు చేస్తోందని అన్నారు. దాదాపు 100 దేశాల్లో యామ్జెన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఉజ్జయినీ మహాకాళికి మారు బోనం

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి మారు బోనం కార్యక్రమం మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాఢ బోనాల జాతర నిర్వహించిన తరువాత పండుగ ముగింపుగా కృతజ్ఞతగా ఆలయ సిబ్బంది అమ్మవారికి మారు బోనం సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా మంగళవారం మెక్లోడ్ గూడ మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై బోనాలకు పూజలు నిర్వహించారు. అనంతరం డోలు వాయిద్యాల నడుమ జోగినిలు దేవాలయ సిబ్బందితో కలిసి బోనాలను నెత్తిన పెట్టుకుని మున్నూరు కాపు సంఘం నుండి ఉజ్జయినీ మహాకాళి దేవాలయం వరకు వారితో కలిసి వచ్చి అమ్మవారికి బోనంసమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంతరావు, ఆర్జెసి రామకృష్ణ, సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, సికింద్రాబాద్ అడిషనల్ డిసిపి నరసయ్య మహంకాళి ఏసీపీ శ్రీధర్, ఇన్స్పెక్టర్ లు రవికుమార్, సురేష్. ఆలయ ధర్మకర్తలు దక్కన్ మానవ సేవ సమితి సభ్యులు కిషోర్ కుమార్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, జోగినిలు నిషా క్రాంతి టీం, డోలినిలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్యకు ఇచ్చే నిజమైన గౌరవం భారతరత్న మాత్రమే

భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్యకు అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిలిచిన త్రివర్ణ పతాకాన్ని అందించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడికి భారత ప్రభుత్వం ఇవ్వగల ఏకైక సముచితమైన నివాళి భారతరత్న మాత్రమేనంటూ ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఓ బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 'హర్ ఘర్ తిరంగా' పిలుపును స్వాగతిస్తూనే... జాతీయ జెండా రూపకర్త విషయంలో కేంద్రం చూపుతున్న నిర్లక్ష్యాన్ని వీహెచ్ ఎండగట్టారు. దేశమంతటా త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతున్నప్పుడు, దానికి ప్రాణం పోసిన తెలుగు నేల ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య సేవలను ప్రధాని మోదీ ఎందుకు విస్మరిస్తున్నారో అర్థం కావడం లేదని ఘాటుగా ప్రశ్నించారు. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇస్తేనే ప్రతి భారతీయుడికి, సమరయోధుల త్యాగాలకు సరైన గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. గతంలోనే తాను హైదరాబాద్‌లో పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఈ మహత్తర నిర్ణయం తీసుకోవాలని లేఖలో కోరారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో స్థానికులు, పోలీసులు వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రధాని మోదీకి వచ్చిన కానుకల వేలం..

వీటిని కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఇ-వేలం నిర్వహించి విక్రయిస్తోంది. ఈ వేలాల ద్వారా ఇప్పటివరకు రూ.52 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు కేంద్రం వెల్లడించింది.కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేఖావత్ లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ప్రధాని కానుకల వేలం ద్వారా వచ్చిన ఆదాయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్ (NGMA) ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతోంది.2020 తర్వాత నిర్వహించిన వేలాల ద్వారా వచ్చిన ఆదాయం ఇలా ఉంది:

2021 తొలి ఎడిషన్: రూ.3.1 కోట్లు
2022 రెండో ఎడిషన్: రూ.3.6 కోట్లు
2023 మూడో ఎడిషన్: రూ.15.8 కోట్లు
2023 నాలుగో ఎడిషన్: రూ.14.4 కోట్లు
2024 ఐదో ఎడిషన్: రూ.11.16 కోట్లు
2024 ఆరో ఎడిషన్: రూ.2.24 కోట్లు
2025 ఏడో ఎడిషన్: రూ.1.89 కోట్లు

ఈ మొత్తం కలిపితే రూ.52 కోట్లకు పైగా నిధులు సమకూరినట్లు కేంద్రం తెలిపింది. సాధారణంగా ప్రధాని మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 31 వరకు ఈ-వేలం నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. 2019కు ముందు ప్రధానికి వచ్చిన ఇలాంటి కానుకలు, స్మృతిచిహ్నాలను చీ+హీూ ఆధ్వర్యంలో ఈ తరహాలో వేలం వేసే విధానం లేదని కేంద్ర మంత్రి షేకావత్ పేర్కొన్నారు.

**వేలంలో ఏ వస్తువులు ఉంటాయి?**

ప్రధాని మోదీకి అందిన కానుకల్లో దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతి, కళా సంపదకు ప్రతీకలైన వస్తువులు ఉంటాయి. పెయింటింగ్స్, శిల్పాలు, హస్తకళా వస్తువులు, మతపరమైన విగ్రహాలు, చేనేత వస్త్రాలు, క్రీడా స్మృతిచిహ్నాలు వంటి అనేక రకాల వస్తువులు వేలానికి వస్తాయి. వాటిలో కొన్ని వస్తువులు భారీ ధరలు పలికాయి. గాజు ఫ్రేమ్‌లో మినియేచర్ ఆలయ నిర్మాణంతో ఉన్న తుల్జా భవానీ విగ్రహం సుమారు రూ.1.03 కోట్ల వరకు ధర పలికినట్లు సమాచారం.

అయోధ్య రామమందిర మెటాలిక్ మోడల్, జమ్మూకశ్మీర్ పష్మీనా షాల్, తంజావూరు రామ దర్బార్ చిత్రం, నటరాజ మెటాలిక్ విగ్రహం, గుజరాత్ రోగన్ ఆర్ట్ 'ట్రీ ఆఫ్ లైఫ్', నాగాలాండ్ చేనేత షాల్, వివిధ వస్త్రాలు, పెయింటింగ్స్ కూడా వేలంలో ఆకర్షణగా నిలిచాయి. క్రీడలకు సంబంధించిన వస్తువులు కూడా వేలంలో ప్రత్యేక ఆసక్తిని కలిగించాయి. 2024 పారాలింపిక్స్ క్రీడాకారుల బూట్లు, ఒలింపిక్, పారాలింపిక్ క్రీడా సామగ్రితో పాటు స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు సంబంధించిన జావెలిన్, రామమందిరం, కాశీ విశ్వనాథ ఆలయ నమూనాలు వంటి వస్తువులు కూడా వేలంలోకి వచ్చాయి.అసలు ఆ రూ.52 కోట్లు ఎక్కడికి?

ప్రధాని మోదీకి వచ్చిన కానుకలను వేలం వేసి వచ్చిన ఆదాయాన్ని నమామి గంగే కార్యక్రమానికి కేటాయిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. గంగా నది పరిరక్షణ, పునరుద్ధరణ, కాలుష్య నివారణ వంటి కార్యక్రమాలకు ఈ నిధులను ఉపయోగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమమైన నమామి గంగే కింద గంగా, దాని ఉపనదుల్లో కాలుష్యాన్ని తగ్గించడం, నదీ పునరుజ్జీవనం, పర్యావరణ వ్యవస్థను పరిరక్షించడం వంటి చర్యలు చేపడుతున్నారు. మురుగునీటి శుద్ధి మౌలిక సదుపాయాలు, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, జీవవైవిధ్య పరిరక్షణ తదితర ప్రాజెక్టులు ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (NMCG) అమలు చేస్తోంది.

**గుజరాత్ సీఎంగా ఉన్నప్పటి నుంచే..**

ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా తనకు వచ్చిన కానుకలను వేలం వేసి వచ్చిన మొత్తాన్ని బాలికల విద్య కోసం వినియోగించేవారని కేంద్రం వెల్లడించింది. ఇప్పుడు అదే విధానాన్ని జాతీయ స్థాయిలో కొనసాగిస్తూ.. వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని గంగా నది పరిరక్షణకు కేటాయిస్తున్నట్లు తెలిపింది. అంటే.. ప్రముఖులు, సంస్థలు ప్రధానమంత్రికి అందించిన కానుకలు వ్యక్తిగతంగా భద్రపరచడం కాకుండా.. వాటిని ప్రజా ప్రయోజనానికి ఉపయోగపడేలా వేలం వేస్తున్నారు. వేలం ద్వారా వచ్చిన నిధులు దేశంలోని కీలక పర్యావరణ కార్యక్రమానికి మళ్లించడం ఈ ప్రక్రియలో ప్రధాన అంశంగా నిలుస్తోంది.

**పూర్తి జాబితా ఎక్కడ చూడొచ్చు?**

ప్రధాని కానుకలు, మెమెంటోల ఇ-వేలం సమయంలో వస్తువుల పూర్తి వివరాలు, వాటి చిత్రాలు, ప్రారంభ ధరలు, వేలం ధరలు తదితర సమాచారాన్ని అధికారిక ్రావీ వీవఎవత్‌శీం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. మొత్తంగా చూస్తే.. ప్రధానమంత్రికి వచ్చిన ఒక జ్ఞాపికలు, కానుకల వేలం ద్వారా కొత్త విలువను సంతరించుకుంటోంది. కానుకగా వచ్చిన వస్తువు వేలంలో ఆదాయంగా మారి.. ఆ ఆదాయం గంగా నది పరిరక్షణకు ఉపయోగపడటం ఈ మొత్తం ప్రక్రియలో ఆసక్తికరమైన అంశంగా నిలుస్తోంది.

# సంక్షేమ శాఖ లో చిన్నారులు, వృద్ధుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి





-సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి
-వంటశాలలు, వసతి గదులు, పరిసరాల పరిశు భ్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి
-సుల్తానాబాద్ మండలంలోని సంక్షేమ సంస్థలు, బాల రక్ష భవన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 11 ( తెలంగాణ పత్రిక )

సంక్షేమ శాఖ లో వసతి పొందుతున్న చిన్నారులు, వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత, అవసరమైన సంరక్షణ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సుల్తానా బాద్ మండలంలోని క్యాడర్ దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం, బాల సదనం పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రాన్ని, అలాగే పెద్దపల్లిలోని రంగంపల్లి బాల రక్షక భవన్‌ను జిల్లా కలెక్టర్ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సంస్థల్లోని వసతి సౌకర్యాలు, సిబ్బంది విధుల నిర్వహణ, చిన్నారులు, వృద్ధులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాలలు, డార్మిటరీలనుజిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంటశాలల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిసరాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గదుల్లో పరిశుభ్రత, తగిన సౌకర్యాలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, అవసరమైన చోట తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బంది విధుల నిర్వహణపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయానికి విధులకు హాజరై, తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి స్థాయి బాధ్యతతో, సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా సంస్థల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.చిన్నారులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వారి ఆరోగ్యం, భద్రత, ఆహారం, వసతి తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారి అవసరాలను గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. బాల రక్షక భవన్‌లోచిన్నారుల సంరక్షణ, రక్షణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అక్కడ పనిచేస్తున్న ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సిబ్బంది బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం పోక్సో కేసులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలలపై లైంగిక వేధింపులు, హింస వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, అవసరమైన సహాయం, కౌన్సెలింగ్ తదితర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల రక్షక వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భరోసా కేంద్రాలను కూడా పరిశీలించి బాలల రక్షణ, సంరక్షణకు సంబంధించిన కేసులను సున్నితంగా పరిగణించి, బాధితులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ సేవలు, రక్షణ వ్యవస్థలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.బాలలపై జరిగే హింస, వేధింపులు, నిర్లక్ష్యం వంటి ఘటనలను గుర్తించి సంబంధిత వ్యవస్థల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, తద్వారా అవసరమైన ప్రతి కేసు అధికారుల దృష్టికి వచ్చి బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, సహాయం అందించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు, సంస్థల నిర్వాహకులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## శివలింగాపురంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 11

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున మణుగూరు పట్టణంలోని శివలింగాపురం ప్రాంతంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేస్తూ పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై ప్రత్యేక దృష్టి సారించారు. 147 వాహనాలకు సంబంధించిన పాత పెండింగ్ చలాన్ల ద్వారా మొత్తం రూ.35 వేల రూపాయలను వసూలు చేశారు. అదేవిధంగా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై 13 స్పాట్ కేసులు నమోదు చేశారు. సరైన నంబర్ ప్లేట్లు లేని 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్రమంగా తరలిస్తున్న/నిల్వ చేసిన రూ.35వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులను నమోదు చేశారు. అనంతరం శివలింగాపురం కాలనీవాసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటుచేసి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా కాలనీల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను తెలుసుకుని, తగిన ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, మణుగూరు సీఐ నాగబాబు, ఏడుల్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐలు, పోలీస్ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

-విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు
-ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు11 ( తెలంగాణ పత్రిక )



మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించి ప్రాథమికంగా విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రాథమిక విచారణలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభావం లోపించడం, ప్రభుత్వ ఉద్యోగికి తగని ప్రవర్తన వంటి అంశాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా) నిబంధనలు, 1964లోని రూల్ 3(1), 3(2) నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 20 ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (జజూా) రూల్స్, 1991లోని రూల్ 8(1) ప్రకారం శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో జీవనాధార భత్యంతో పాటు డి.ఏ. మరియు ఇతర పరిహార భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షస్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

## మృతుడి కుటుంబానికి హరీశ్ రావు ఆర్థిక సాయం



నంగునూరు, ఆగస్టు 11(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శివాజీ నగర్ కు చెందిన గౌరబోయిన సంతోష్ తను ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. సంతోష్ ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. ఈ విషాద ఘటనతో సంతోష్ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సంతోష్ కుటుంబానికి అండగా నిలిచారు. తన తరఫున గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హరీశ్ రావు భరోసా ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. సంతోష్ కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము కూడా ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, కోనేటి సత్యం, రంగు రాజు గౌడ్, పరమాండ్ల మల్లేశం, జాజాల చందు, ఎల రాజేంద్ర, కాటం రాజేశ్, బాలచారి, ఇజారుద్దీన్, జనార్ధన్, ముంద్రాతి యాదగిరి, ఈశ్వరయ్య, బిక్షపతి, గౌరబోయిన మల్లేశం, యాదగిరి, ఐలయ్య, రాజయ్య, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 11

జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ సర్కిల్‌లో తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి సందడి చేశారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, జగిత్యాలలో మొదటిసారిగా తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల ఆధ్వర్యంలో బోనాల జాతర నిర్వహించడం అభినందనీయమన్నారు. బోనాలు తెలంగాణ ప్రజలకు కేవలం ఒక పండుగ మాత్రమే కాదని,అది మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలతో ముడిపడిన ఒక ఎమోషన్ అని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, జానపద కళలను భావితరాలకు అందించడంలో చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దయ్యాల చంద్రకళ శంకర్, యూట్యూబర్స్,కళాకారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో షేర్వెల్ టెక్నాలజీతో ఇందిరమ్మ గృహ నిర్మాణం

-పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగష్టు 11



సతీష్,విద్యాసాగర్ ఆధ్వర్యం లో షేర్వాల్ టెక్నాలజీ తో ఇళ్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయం.ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో పేదల ప్రజల సొంతింటి కల సాకారం.450 గజాలలో రూఫ్,650 గజాలలో, 5 లక్షల లో ఇళ్లు నిర్మాణం పూర్తి చేసి,పేద ప్రజలకు అప్పుల భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం షేర్వాల్ టెక్నాలజీని ప్రోత్సహిస్తుంది.డబల్ బెడ్ రూమ్ ,హాల్ కిచెన్ తో నిర్మాణం.భారత దేశంలో ఎక్కడాలేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నారు.మొదటి విడత 3500ఇళ్లు మంజూరు అయ్యాయి.2వ విడత లో 2వేల ఇళ్లు మంజూరు కానున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు గొప్ప కార్యక్రమం.గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాదు.యువత సొంత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలీ అన్నారు. తక్కువ ఖర్చు తో నిర్మించే ఈ టెక్నాలజీని లబ్దిదారులు ఆలోచన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,పాక్స్ చైర్మెన్ సందీప్ రావు,సీనియర్ నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి,నాయకులు శ్రీపాల్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# శ్రీ చక్ర నారికేళ జలాభిషేక కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ



కామారెడ్డి, ఆగస్టు 11,తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి )

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో ఈ రోజు ఆగస్టు 15వ తేదీన శ్రీ పరంజ్యోతి భగవతి పద్మావతి అమ్మ జన్మదినోత్సవం సందర్భంగా ఆలయంలో శ్రీ పరంజ్యోతి భగవతి శ్రీ చక్ర నారికేల జలాభిషేకం మరియు ఐశ్వర్య లడ్డు పూజ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ సేవకులు మాట్లాడుతూ పద్మావతి అమ్మ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాల తదనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు అన్న ప్రసాదం చేయాలనుకున్న భక్తులు 9849601438 నెంబర్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం నారాయణ,ఎర్రం విజయ్ కుమార్,డాక్టర్ నీల బాలు, ప్రవీణ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మధిర పట్టణ అబివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకం

- కేసీఆర్ పదేళ్ల పాలనలో పట్టణ సుందరీకరణ..కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో విధ్వంసం
- భట్టి విక్రమార్క కమీషన్ల కోసమే అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు
-అభివృది పేరుతో కాంగ్రెస్ నాయకుల దోపిడీని అడ్డుకుంటాం

మధిర,తెలంగాణ పత్రిక; ఆగస్టు 11:

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధిర పట్టణం లో అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మధిర పట్టణం లో సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా మంగళవారం నాడు మధిర పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో మధిర పట్టణం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు, సుందరీకరణ జరిగిందని కానీ ఇప్పుడు మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో విధ్వంసం జరుగుతుందని విమర్శించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి గా భట్టి విక్రమార్క కేవలం కమీషన్ల కోసమే అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో పట్టణం లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చెప్పుకోదగిన అభివృద్ధి పని ఒక్కటి కూడా జరగలేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కనీస నిబంధనలు కూడా పాటించకుండా ఇష్టానుసారంగా మార్కింగ్ చేసి కూల్చివేతలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇప్పటికే పట్టణం లోని రోడ్లను పూర్తిగా ధ్వంసం చేశారని వాటికి మరమ్మతులు చేయకుండానే మళ్లీ అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ పేరుతో రోడ్లను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మధిర లో అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకులు దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# దోమకొండ సబ్ డివిజన్లోతెరుచుకొని 20 రేషన్ దుకాణాలు

-రేషన్ డీలర్ల జిల్లా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నె మల్లారెడ్డి

కామారెడ్డి ,ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ ఎమ్మెల్సీ పాయింట్ పరిధి లో గల దోమకొండ బీబీపేట్ బిక్నూర్ రాజంపేట మండలాల్లో కలిసి దాదాపు 90 రేషన్ దుకాణాలు ఉన్నవి ఇట్టి దుకాణాలలో ఇప్పటివరకు 60 శాతం దుకాణాలకు మాత్రమే మూడు నెలల్లో బియ్యం లో భాగంగా ప్రతి షాపుకు సగం సగం బియ్యము సరఫరా చేశారు మిగతా ఇంకా 40% షాపులకు ఇప్పటివరకు మొత్తానికి బియ్యము వేయలేదు దానితో 40 శాతం రేషన్ షాపులు తీర్చుకోలేదు ఫలితంగా ఆయా గ్రామాల రేషన్ వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు అని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నె మల్లారెడ్డి తెలిపారు. రేషన్ డీలర్ లుప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున తక్షణం కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై డిఎం డిఎస్ఓ తక్షణం రోజుకు ఐదు లారీల చొప్పున పంపించినచో బియ్యం పంపిణీకి మార్గం సుగుమమం అవుతుందని ఆయన కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన పాత్ర కళాకారులదే

-కళాకారులు నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్న జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 11



ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో కళాకారులు బోనాల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తి రాష్ట్రం అంత సుభిక్షంగా ఉండాలి అని కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం.ఎల్నినో ప్రమాద పరిస్థితిలో వర్షాలు అనుకూలించి కాలం కలిసి రావాలి,రైతాంగానికి పంటలు పండి,సమాజమంతా శాంతి సౌభాగ్యాలతో కలకలలాడాలనే ఆలోచనతో ఆడబిడ్డలు అందరు బోనం ఎత్తుకొని బోనాల పండుగ ఘనంగా నిర్వహింప చేయడం అభినందనీయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కేసీఆర్ పిలుపు మేరకు ప్రధాన పాత్ర పోషించింది కళాకారులు. గజ్జె కట్టి సమాజాన్ని చైతన్యపరిచే, తెలంగాణ భావనలను రేకెత్తించే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో మాత్రమే యావత్ తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందగలుగుతాం, నీళు నిధులు నియామకాలు మన హక్కుగా గోదావరి,కృష్ణ జలాలపై మన హక్కులు పొందాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో మాత్రమే సాధ్యం అవుతుంది అని ఆనాడు కెసిఆర్ పిలుపుమేరకు కళాకారులు అందరు గజ్జ కట్టి ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారు.జగిత్యాల ఉద్యమాల గడ్డ,జగిత్యాలకు ఒక ప్రత్యేకత ఉంది.ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చూస్తే, అడబిడ్డలు బోనాలు ఎత్తుకొని వస్తూ ఉంటే తెలంగాణ తల్లి బోనం ఎత్తుకొని కార్యక్రమాన్ని నిర్వహింప చేసినట్టు ఉంది అని అన్నారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-అఖిలాండ శక్తి స్వరూపిణులు వేములవాడలో కొలువుదీరడం ప్రజల అదృష్టం
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు,11, తెలంగాణ పత్రిక.





ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ప్రతినిత్యం అమ్మవార్ల ఆరాధనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో అలరిస్తుంది. ఈ సందర్భంగా మంగళ వారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా, శ్రీ భగలాముఖి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.ఆషాఢ మాసం ప్రజలందరికీ పవిత్రమైన మాసమని పేర్కొన్నారు.బోనాల జాతర మహోత్సవాలలో అమ్మవార్లను దర్శించుకోవడం తాను చేసుకున్న పుణ్యమన్నారు.ఆలయంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా,శ్రీ భగలాముఖి అమ్మవార్లు ఒకే చోట కొలువుదీరి భక్తులకు దర్శనమివ్వడం వేములవాడ ప్రజల అదృష్టమని తెలియజేశారు.అఖిలాండ శక్తి స్వరూపిణులైన అమ్మ వార్ల కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.అమ్మవార్ల దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని,రైతులు సంతోషంగా ఉండా లని కోరుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు.ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోనాల జాతర మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.ముఖ్యంగా ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ,ఆలయ అభివృద్ధి,భక్తుల సౌకర్యాల కల్పనలో కమిటీ చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం అమ్మవార్ల చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ తుమ్ మధు,కౌన్సిలర్లు తోట రాజు,కొండ శేఖర్,అన్నారం శ్రీనివాస్,కుమ్మరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,నాగుల విష్ణు ప్రసాద్, పాత సత్యలక్ష్మి, బైరి సతీష్ ముదిరాజ్ లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు కందుల క్రాంతి కుమార్,భివండి శ్రీనివాస్, నరేష్ ,మైలారం రాము తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి కాలనీలో వైభవంగా అమ్మవారి పలహారం బండి ఊరేగింపు

-కురుమ సంఘం, యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు
-రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,

ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)





పాపిరెడ్డి కాలనీలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా కురుమ సంఘం మరియు యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలహారం బండిని అలంకరించి కాలనీలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. యువత ఉత్సాహంగా పాల్గొని ఊరేగింపును ముందుండి నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణలతో కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, యువత, మహిళలు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు..

# రాజ్యాంగ విలువలను విస్మరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి
-ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలపై బీజేపీ పట్టణ శాఖ ఆగ్రహం..

వేములవాడ, ఆగస్టు,11, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ..స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలు శోచనీయమన్నారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఆది శ్రీనివాస్ రాజ్యాంగ విలువలను విస్మరించి మాట్లాడటం సరికాదని విమర్శించారు. ఏ దేశంలో ఉండి ఏం మాట్లాడుతున్నారో, స్పృహలో ఉండి మాట్లాడుతున్నారా అంటూ ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు స్పీకర్‌కు ఆది శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్రం నుంచి కోట్లాది రూపాయల నిధులు తీసుకువస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని శ్రీధర్ పేర్కొన్నారు.పార్టీలు మారుతూ రాజకీయాలు చేసే వారి కంటే,ఒకే పార్టీని, ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకుని సనాతన ధర్మం కోసం బీజేపీ నాయకులు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారని అన్నారు.దేశవ్యాప్తంగా ప్రజాదరణ ఉన్న ప్రధాని మోదీ, బండి సంజయ్‌పై వ్యాఖ్యలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రి పదవి వస్తుందనే భ్రమలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతున్నారని శ్రీధర్ విమర్శించారు.తమ సొంత వార్డు కౌన్సిలర్లను కూడా గెలిపించుకోలేకపోయారని, ఏదో విధంగా మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకున్నారని ఆరోపించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్ని కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చారో, పట్టణ అభివృద్ధికి ఎంత నిధులు సాధించారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రజలు నిత్యం ప్రయాణించే రోడ్ల పరిస్థితిని చూస్తే అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో తెలుస్తుందని అన్నారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రధాని మోదీ,కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని శ్రీధర్ అన్నారు. ప్రపంచ దేశాలు సైతం ప్రధాని మోదీని గౌరవిస్తున్నాయని, ఆ విషయం ఆది శ్రీనివాస్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ప్రధాని మోదీ, బండి సంజయ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆది శ్రీనివాస్ వెంటనే వెనక్కి తీసుకుని, వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీజేపీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు రాపల్లి శ్రీధర్ తెలిపారు లేని పక్షంలో మీరు మీ శాసనసభ పదవికి రాజీనామా చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముత్యం నాయకులు గడ్డమీద శీను కటకం శ్రీనివాస్ వాసం మల్లేశం యాదవ్ బిల్లాకృష్ణ జవ్వాజి శేఖర్ నామాల శేఖర్ నేరెళ్ల సాయి కిరణ్ వావిలాల నరసయ్య లాల శేఖర్ నాంపల్లి లక్ష్మణ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతరలో అంబరాలంటిన సంబరాలు

**జగిత్యాల టౌన్, ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. జగిత్యాల మినీ స్టేడియం నుంచి పోచమ్మవాడలోని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించేందుకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి హాజరై బోనాల జాతర సంబరాల్లో పాల్గొన్నారు. మహిళా కళాకారులు బోనాలతో చేసిన నృత్యాలు పోతురాజుల నృత్యాలు ఒగ్గు కళాకారుల డప్పు చప్పుళ్లతో జగిత్యాల పట్టణంలోని రహదారులు మార్మోగాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక





కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులు తమ ప్రదర్శనలతో జాతరకు మరింత శోభ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి కౌన్సిలర్లు అరవ లక్ష్మి, దయాల చంద్రకళ, జగిత్యాల జిల్లా యూ ట్యూబర్స్ కళాకారుల బృందం, బోనాల జాతర వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లిక్, తేజ, సీనియర్ కళా ప్రతినిధి కళాశ్రీ గుండేటి రాజు, నాయకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ నాందేవ్ మహారాజ్ 676వ. వార్షికోత్సవ వేడుకలు

**-మేరు(దర్జి )సంఘం అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో**

**పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 11.**

పోతంగల్ మండలంలోని దోమలేడిగి గ్రామంలో సంత్ నాందేవ్ మహారాజ్ సమాధి వార్షికోత్సవం మేరు కులస్తుల అధ్యక్షులు గట్ల రవీందర్ ఆధ్వర్యంలో విఠలేశ్వర్ మందిర్ వద్ద భక్తిశ్రద్ధలతో మేరు కులస్తులందరూ భక్తులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామప్ప మహారాజు గారిచే ప్రవచనలు జీవిత చరిత్ర కీర్తన భజనలు భక్తులకు గ్రామస్తులందరినీ చాలా ఆనందింపజేశాయి. కామప్ప మహారాజు మాట్లాడుతూ.... పోతంగల్ గ్రామంలో 8 సంవత్సరాలు నుండి ఈ వేడుకలను ఘనంగా జరుపుకునేవారు, నేడు రవీందర్ ఆధ్వర్యంలో మహారాజ్ పుణ్యతిధి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేర కులస్తుల ఆరాధ్య దైవమైన సంతు శ్రీ నాందేవ్ మహారాజ్ 676వ. పుణ్యతిధి వేడుకలను నిర్వహించడం పట్ల పాండురంగ విట్టలేశ్వరుని పరమ భక్తుడు నాందేవ్ మహారాజ్ అని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణముతో ఆలయాలలో పూజలను చేస్తూ భక్తి మార్గంలో నడవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. సంత్ నాందేవ్ మహారాజ్ భక్తులైన మేరు కులస్తులు అభివృద్ధి చెందాలని వారందరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. అనంతరం విఠలేశ్వర ఆలయం వద్ద భక్తుల కొరకు గ్రామ ప్రజలకు మహా అన్నదాన





కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మేరీ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో కామప్ప మహారాజుకు భజన మండలి భక్తులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ కుమార్ ఉపాధ్యక్షులకు పప్పుల సైదయ్య క్యాషియర్ గైక్వాడ్ రాముకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెల్ల గంగాధర్, శ్రీధర్,మగ్గే వార్ రాములు గ్రామ పెద్దలు దిగంబర్ పటేల్ మాజీ సర్పంచ్ మంగలి లక్ష్మణ్ మహిళలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఉజ్జయిని మహంకాళి

**-మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఆలయానికి చేరుకున్న బోనాల ఉత్సవ అమ్మవార్లు**

**వేములవాడ, ఆగస్టు,11, తెలంగాణ పత్రిక.**

ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఉదయం అమ్మవార్లకు వేద పండితులచే ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరంమహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో బోనాల ఉత్సవ అమ్మవార్లను ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామస్మరణతో ర్యాలీగా ఆలయానికి చేరుకోవడంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.డప్పుచప్పుళ్లు,మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.శాకాంబరీ అవతారంలో అమ్మవార్ల దర్శనం ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా, శ్రీ భగలాముఖి అమ్మవార్లను శాకాంబరీ అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ రకాల కూరగాయలు,ఆకుకూరలు,పండ్లు తదితరాలతో అమ్మవార్లను విశేషంగా అలంకరించి భక్తులకు




దర్శనం కల్పించారు.శాకాంబరీ అవతారంలో కొలువుదీరిన ముగ్గురు అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శాకాంబరీ దేవి అన్నదాతలకు,పాడిపంటలకు ప్రతీకగా భావించబడుతుండటంతో రైతులు, మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తుల రాకతో ఉజ్జయిని మహంకాళి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఆలయ కమిటీ



సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మోహన్ రావు పటేల్ పరామర్శ

**-విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి ఓదార్పు**

**ముధోల్:11ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

నియోజకవర్గ కేంద్రంలో బాధిత కుటుంబాలకు ఆసరాగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇటీవలే విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ముద్గల సాయినాథ్ కుటుంబాన్ని ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకులు మోహన్ రావు పటేల్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ఘటన వివరాల ను అడిగి తెలుసుకొని వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ . 10వేల ఆర్థిక సహాయంఅందజేశారు. దీంతో ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని మోహన్ రావు పటేల్ తెలిపారు. అదేవిధంగా పిల్లలకు విద్య ను అభ్యసించేందుకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఆయన వెంట



ముధోల్ సర్పంచ్ ఎజాజోద్దీన్, మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్, బీజేపీ నాయకులు ధర్మపురి సుదర్శన్, సంగోల్ల పోతన్న కార్యకర్త లు తదితరులు ఉన్నారు.

# వరి సాగు పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి జూలకంటి రంగారెడ్డి

**-ఈనెల 13న జరిగే కే ఆర్ ఎం సమావేశంలో నికరజలాలపై చర్చించాలి కాలేశ్వరం నీటిని ఉపయోగించుకోవాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి.**




**మిర్యాలగూడ ప్రతినిధి //ఆగస్టు 11:(తెలంగాణ పత్రిక):-**

వర్షాభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఖరీఫ్ సాగుపై అఖిల పక్ష సమావేశం జరిపి చర్చించి రైతాంగాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై ఈనెల 13వ తేదీన జరిగే కృష్ణ నది మేనేజ్మెంట్ బోర్డులో వివరించాలని ఆయన కోరారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం వల్ల ఆల్మట్టి ప్రాజెక్టులోకి నీరు చేరి 129 టీఎంసీల సామర్థ్యాన్ని గాను 124 టీఎంసీల నీరు వచ్చి చేరిందని అక్కడి నుండి 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువనున్న నారాయణపుర్ ప్రాజెక్టుకు వదులుతున్నారని తెలిపారు. 37టీఎంసీల సామర్థ్యం కలిగిన నారాయణపూర్ నిండిందని అక్కడినుండి 9:30 టిఎంసిల సామర్థ్యం గల జూరాలకు 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారని చెప్పారు. జూరాల ప్రాజెక్టు నుండి 23 వేల క్యూసెక్కుల నీటిని 217టీఎంసీల సామర్థ్యం కలిగిన శ్రీశైలం ప్రాజెక్టుకు 23వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని శ్రీశైలంలో 182 టీఎంసీలు నీరు చేరిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జునసాగర్ కు 25వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని రాయలసీమకు పంపుతున్నారని తెలిపారు. డ్యాములన్ని నిండిన తర్వాతనే సాగరకు నీటిని విడుదల చేస్తామండటం అన్యాయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వర్షాల కోసం నీటి యజ్ఞం చేయడం కంటే రావాల్సిన నీటి కోసం పోరాటం చేయటం సరి అయిందని వారు తెలిపారు. ఉన్న నీటిని కాలువలకు వదలడం వల్ల బోర్లు బావులకు భూగర్భ జలాలు పెరుగుతాయని దాంతో మెట్ట పంటలకు ఉపయోగపడుతుందని తెలిపారు. మిర్యాలగూడ ప్రాంతంలో వందలాది రైస్ మిల్లు ఉన్నాయని మిల్లు నడవకపోతే అందులో పనిచేసి వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోవడం మే కాక బియ్యం ధరలు కూడా పెరుగుతాయని వారు తెలిపారు. లక్ష కోట్లతో నిర్మించబడిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎంతవరకు అవకాశం ఉంటే అంతవరకు నీటిని వదిలి సేద్యం అయ్యేలా చూడాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పూడిక బాగా పెరగటం వల్ల నీటి నిలువ తగ్గుతుందని నిపుణులు తెలుపుతున్నట్లుగా అన్నారు. అందుకోసమే పూడికను తొలగించడం వల్ల సుమారు 100 టీఎంసీల నీరు రిజర్వ్ చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు. యజ్ఞ యాగాలు చేయడం వల్ల ప్రయోజనం అంతగా ఉండదని ఉన్న నీటి ఏ విధంగా వాడుకోవాలో ఆలోచించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, పట్టణ కమిటీ కార్యదర్శి భావండ్ల పాండు, పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు11):**



సింగరేణి ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశానుసారం మంగళవారం నాడు జనరల్ మేనేజర్ కార్యాలయం నందు సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ సిటైపు, జేకే, ఓల్డ్ కాలనీలో గల యస్డి టైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో తాజా ఎలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు. ఈ సందర్భముగా అడిషనల్ ఎస్ఓటు జీఎం, ఏరియా క్వాలిటీ మేనేజర్ రామదాస్ మాట్లాడుతూ..అర్హత కలిగినవారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయబడతాయని అలాగే క్వార్టర్ ఎలాట్మెంట్ కమిటివారు పూర్తి పారదర్శకంగా ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, ఏరియా ఇంజనీరు లక్ష్మణమూర్తి, సీనియర్ పర్సనల్ జి.సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్న, తిరుపతి, జీఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ మండలవార్డు సభ్యుల ఫోరం ఏర్పాటు



కామారెడ్డి ,ఆగస్టు 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని దోమకొండ గ్రామంలో మంగళవారం ఉప సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపకులు బోట్ల కార్తీక్, వార్డ్ సభ్యులఫోరం బుర్ర సురేష్ ఆదేశాల మేరకు ఈరోజు మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యుల సమక్షంలో వార్డు సభ్యుల మండల అధ్యక్షునిగా శివాయిపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు, కుమ్మరి సేనపతి ప్రధాన కార్యదర్శిగా, బేజారా మధుసూదన్ రెడ్డి సెక్రెటరీగా జె నవీన్ జాయింట్ సెక్రెటరీ, కర్రోల స్వామి గౌడ్ కోశాధికారి నిమ్మ నందు సలహాదారులు, గా నగారం నరసింహులు శ్రీహరి సురభి రాజేశ్వరరావు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వార్డ్ మెంబర్ల ఫోరం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పిట్లదేవరాజ్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు దుంపటి రాజు, దోమకొండ ఉప సర్పంచ్ల అధ్యక్షులు , మహేందర్ గౌడ్ కామారెడ్డి జిల్లా వార్డు సభ్యుల జిల్లా ఇంచార్జ్ కాసాల వికాస్ గౌడ్, కో కన్వీనర్ కామాటి శేఖర్ గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్ దోమకొండ మహిళ మండల కమిటీ అధ్యక్షురాలు స్వప్న ఉపాధ్యక్షురాలు మౌనిక ప్రధాన కార్యదర్శి నరసవ్వ ను ఎన్ను కున్నారు. మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు..

## మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు



జగిత్యాల టౌన్, ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఐదు లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతిలక్ష్మణ్ గిరి నాగభూషణం బండ శంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరిహరక్షేత్రం అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య





తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు11):

ఇల్లందు పట్టణంలోని శ్రీహరిహరక్షేత్ర అయ్యప్పస్వామి దేవాలయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ మేరకు దేవాలయ ప్రధాన అర్చకులు ప్రదీపన్ శర్మ స్వాగతం పలుకగా అనంతరం ప్రత్యేకపూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయాన్ని సందర్శించినవారిలో ఇల్లందు నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, గణేశన్, సదానందం, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల అడ్మిషన్లు.. తల్లిదండ్రుల నమ్మకానికి నిదర్శనం

**-2025-26లో 31,140 మంది.. 2026-27లో ఇప్పటివరకు 32,639 మంది విద్యార్థుల నమోదు**

**-గతేడాదితో పోలిస్తే 1,499 మంది విద్యార్థుల అదనపు ప్రవేశాలు**

**-ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తాం**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 11 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగడం సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 31,140 మంది విద్యార్థులు నమోదు కాగా, 2026-27 విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 32,639 మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు.గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 1,499 మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇది సుమారు 4.82 శాతం పెరుగుదల అని పేర్కొన్నారు. కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, జడ్.పి.హెచ్.ఎస్., ఎంపీపీ పాఠశాలలు తదితర ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలుతెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై తల్లిదండ్రులు ఉంచుతున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించి, వారు అన్ని రంగాల్లో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం అందించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగడం ప్రజల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసం పెరుగుతోందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవేశాల పెరుగుదలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో కృషి చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

District wise Enrolment Status as per UDISE+ 2026-27
(Govt_Localbody, TREIS, MS, KGBV & URS)

| Sl No | District Name | Enrolment (2025-26) | Enrolment Target for 2026-27 | Present Enrolment | Target to be achieved | % to be Achieved |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | VIKARABAD | 76989 | 84688 | 76157 | 8531 | 10.07 |
| 2 | MEDAK | 73436 | 80780 | 72867 | 7913 | 9.8 |
| 3 | MAHABUBABAD | 40703 | 44773 | 40405 | 4368 | 9.76 |
| 4 | HYDERABAD | 94638 | 104102 | 94056 | 10046 | 9.65 |
| 5 | SANGAREDDY | 112199 | 123419 | 111934 | 11485 | 9.31 |
| 6 | JOGULAMBA GADWAL | 61417 | 67559 | 61363 | 6196 | 9.17 |
| 7 | WANAPARTHY | 39639 | 43603 | 39696 | 3907 | 8.96 |
| 8 | RANGA REDDY | 142744 | 157018 | 142974 | 14044 | 8.94 |
| 9 | NARAYANPET | 54602 | 60062 | 54693 | 5369 | 8.94 |
| 10 | WARANGAL | 32614 | 35875 | 32739 | 3136 | 8.74 |
| 11 | MEDCHAL MALKAJGIRI | 85264 | 93790 | 85695 | 8095 | 8.63 |
| 12 | JAYASHANKAR BHUPALAPALLY | 18851 | 20736 | 19003 | 1733 | 8.36 |
| 13 | YADADRI BHUVANAGIRI | 45296 | 49826 | 45676 | 4150 | 8.33 |
| 14 | JANGAON | 29846 | 32831 | 30160 | 2671 | 8.14 |
| 15 | KUMURAM BHEEM ASIFABAD | 40531 | 44584 | 40982 | 3602 | 8.08 |
| 16 | KHAMMAM | 65910 | 72501 | 66895 | 5606 | 7.73 |
| 17 | HANUMAKONDA | 30844 | 33928 | 31363 | 2565 | 7.56 |
| 18 | SURYAPET | 49039 | 53943 | 49867 | 4076 | 7.56 |
| 19 | MAHABUBNAGAR | 64643 | 71107 | 65740 | 5367 | 7.55 |
| 20 | SIDDIPET | 81329 | 89462 | 82752 | 6710 | 7.5 |
| 21 | NALGONDA | 76918 | 84610 | 78412 | 6198 | 7.33 |
| 22 | KARIMNAGAR | 40259 | 44285 | 41064 | 3221 | 7.27 |
| 23 | BHADRADRI KOTHAGUDEM | 54468 | 59915 | 55592 | 4323 | 7.22 |
| 24 | KAMAREDDY | 81329 | 89462 | 83023 | 6439 | 7.2 |
| 25 | ADILABAD | 57896 | 63686 | 59225 | 4461 | 7 |
| 26 | NIRMAL | 47969 | 52766 | 49195 | 3571 | 6.77 |
| 27 | NIZAMABAD | 99528 | 109481 | 102543 | 6938 | 6.34 |
| 28 | MULUGU | 17749 | 19524 | 18288 | 1236 | 6.33 |
| 29 | NAGARKURNOOL | 54666 | 60133 | 56796 | 3337 | 5.55 |
| 30 | RAJANNA SIRCILLA | 39761 | 43737 | 41459 | 2278 | 5.21 |
| 31 | JAGITIAL | 59262 | 65188 | 62043 | 3145 | 4.82 |
| 32 | PEDDAPALLI | 31140 | 34254 | 32639 | 1615 | 4.71 |
| 33 | MANCHERIAL | 43072 | 47379 | 45541 | 1838 | 3.88 |
| | Total | 1944551 | 2139006 | 1970837 | 168170 | 7.86 |

# నీలోజిపల్లిలో పచ్చదనం పరవళ్లు.. 800 మొక్కల హరితోత్సవం!



**-జోగినిపల్లి సంతోష్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఘన కార్యక్రమం**

**-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినిపల్లి రవీందర్ రావు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఫౌండర్ రాఘవేందర్ యాదవ్ మొక్కలు నాటారు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, తెలంగాణ పత్రిక

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్--శ్రీమతి రోహిణి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి నియోజకవర్గంలోని నీలోజిపల్లి గ్రామంలో 800 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినిపల్లి రవీందర్ రావు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఫౌండర్ రాఘవేందర్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు.ఉదయం శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కరీంనగర్--సిరిసిల్ల ప్రధాన రహదారిపై నీలోజిపల్లి గ్రామ సరిహద్దులో రోడ్డు డివైడర్‌పై 800 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**మొక్కలు నాటడం ఆనందంగా ఉంది: సుంకె రవిశంకర్**

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. జోగినిపల్లి సంతోష్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నీలోజిపల్లిలో 800 మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.గతంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా నాటిన మొక్కలు ప్రస్తుతం నాలుగేళ్ల వృక్షాలుగా ఎదిగి గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని అన్నారు. విస్తృతంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ పరిస్థితులను సమతుల్యం చేయడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందితే రైతులకు కూడా అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడి మంచి పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మొక్కలు మనుషులతో పాటు సకల జీవరాశులకు నీడను, పక్షులకు గూడును అందిస్తాయని తెలిపారు.కోట్లాది మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్న జోగినిపల్లి సంతోష్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

**సర్పంచ్ భాస్కర్ రెడ్డి చొరవకు అభినందనలు**

గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ 800 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి చొరవను నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రకృతి ప్రేమికులను సమన్వయం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు.గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

**హరిత ఉద్యమానికి స్ఫూర్తిగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడంలో జోగినిపల్లి సంతోష్ కుమార్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలని కోరారు.



**భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు**

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ జెడ్పీటీసీలు ఉమా కొండయ్య, కొంకటి లచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్, మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్, దేశాయిపల్లె సర్పంచ్ భాగ్యలక్ష్మి--శ్రీనివాస్ రెడ్డి, కొంకటి శేఖర్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ ఎంపీట సీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.నీలోజిపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ బాలకిషన్, ఉపసర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు ఉమ్మారెడ్డి శైలజ, అనిల్ రెడ్డి, గూడ రమ్యశ్రీ బాలకిషన్, ఆవుల కవిత మల్లయ్య, కుడుకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు గోనె అనంతరెడ్డి, జక్కని లక్ష్మీనారాయణ, ఎర్ర మల్లయ్య, ఎర్ర ప్రతాప్ రెడ్డి, తిమ్మాపురం సతీష్, కొనుకటి చంద్రయ్య, ఎల్ల లింగారెడ్డి, పెంతల బాల్ రెడ్డి, పెంతల రాజు, అనుముల దేవయ్య, చెంచు సంపత్, ఎల్ల కిషన్ రెడ్డి, అనుముల నాగరాజు, కడుదుల తిరుపతి, అనుముల రాజు, కొనుకటి మల్లికార్జున్, గూడ రమేష్, కొనుకటి మహేందర్, ఆవుల రాములు, మస్కు నాగరాజు, అనుముల శ్రీనివాస్, ఎర్ర సతీష్, ఆవుల లక్ష్మణ్, అనుముల రాంరెడ్డి, కొండాపురం మల్లయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్, సింగిరెడ్డి మల్లయ్య, సింగిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర పెద్ద కిషన్, ఎర్ర కిషన్, ఆవుల నాగరాజు, అనుముల మల్లయ్య, కొనుకటి తిరుపతి (రాములు), ఆవుల రాజేశం, ఆవుల రాజు, కొనుకటి అంజనకుమార్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.800 మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నీలోజిపల్లిలో హరితోత్సవం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# యువతకు ఉపాధి కల్పించడంలో ప్రత్యేక దృష్టి.. ఏడాదిలో 2,872 మందికి ఉద్యోగాలు

-ఉపాధి కల్పనకు వివిధ శాఖలు, సంస్థల సమన్వయంతో నిరంతర చర్యలు
-యువతకు నైపుణ్య శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం
-జిల్లాలోని ప్రతి యువతకు ఉపాధి అవకాశాలు అందేలా కార్యాచరణ
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష






| Abstract Report | | |
|---|---|---|
| S.No | Name of the Organiser | No. Placements |
| 1 | District Employment Office, Peddapalli | 904 |
| 2 | Task | 979 |
| 3 | Go fly | 17 |
| 4 | Indian Army - Agniveer | 23 |
| 5 | TaTa Life Sciences (Granules) | 25 |
| 6 | ITI College | 924 |
| Total | | 2872 |

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు11 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ,గత ఒక సంవత్సరం కాలంలో వివిధ ప్రభుత్వ శాఖలు, శిక్షణా సంస్థలు, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో జిల్లాలో మొత్తం 2,872 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లుజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. యువతలోని నైపుణ్యాలను గుర్తించి, వారికి తగిన శిక్షణ అందించడంతో పాటు,ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా ఉపాధి కార్యాలయం, టాస్క్ , గో ఫ్లై ఇండియన్ ఆర్మీ--అగ్నివీర్, టాటా లైఫ్ సైన్సెస్ (గ్రాణుల్స్ ), ఐటీఐ కళాశాల తదితర సంస్థల ద్వారా పెద్ద సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు.జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో 904 మందికి, టాస్క్ ద్వారా 979 మందికి, గో ఫ్లై ద్వారా 17 మందికి, ఇండియన్ ఆర్మీ--అగ్నివీర్ నియామకాల ద్వారా 23 మందికి, టాటా లైఫ్ సైన్సెస్ (గ్రాణుల్స్ ) ద్వారా 25 మందికి, ఐటీఐ కళాశాల ద్వారా 924 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సంస్థల సమన్వయంతో మొత్తం 2,872 మంది యువత ఉద్యోగాలు పొందడం జిల్లాలో ఉపాధి కల్పనకు చేపడుతున్న చర్యలకు నిదర్శనమన్నారు. యువతకు కేవలం శిక్షణ అందించడం మాత్రమే కాకుండా, శిక్షణ అనంతరం వారికి ఉద్యోగాలు లభించేలా సంబంధిత సంస్థలతో సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ మేళాలు, క్యాంపస్ నియామకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, వివిధ నియామక ప్రక్రియల ద్వారా మరిన్ని అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. యువతలోని ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ జిల్లాలోని యువత విద్యార్హతలు, నైపుణ్యాలు, ఆసక్తులకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థలు, శిక్షణా కేంద్రాలతో సమన్వయం పెంచి జిల్లాలోనే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ అందుబాటులో ఉన్న ఉద్యోగ, శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, శిక్షణా సంస్థలు, పరిశ్రమలు సమన్వయంతో పనిచేస్తే మరింత పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు.జిల్లాలోని ప్రతి యువకుడు, యువతి తమ విద్యార్హతలకు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగాన్ని పొందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, జిల్లాలోని యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగిస్తామని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చొరవ చూపిన జిల్లా ఉపాధి కార్యాలయం, టాస్క్ ఐటీఐ కళాశాల, వివిధ నియామక సంస్థలు, శిక్షణా సంస్థలు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. యువతకు ఉపాధి కల్పనలో సాధించిన ఈ ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లి, పెద్దపల్లి జిల్లాను నైపుణ్యం--ఉపాధి కల్పనలో మరింత ముందంజలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. యువతకు నైపుణ్యాలు, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గత ఒక సంవత్సరం కాలంలో 2,872 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన విధంగానే, భవిష్యత్తులో కూడా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో మరింత మంది యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# ఎంఎస్ఎంఈడీ సవరణతో ఎంఎస్ఎంఈలకు మరింత ప్రయోజనం

-సకాలంలో చెల్లింపులు, వేగవంతమైన వివాదాల పరిష్కారానికి అవకాశం
-ఎంఎస్ఎంఈలు ప్రభుత్వ నిబంధనలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి
-జిల్లా పరిశ్రమల మేనేజర్ ఏ. కీర్తి కాంత్

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 11 ( తెలంగాణ పత్రిక )

సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, సకాలంలో చెల్లింపులు పొందేలా చేయడం, వ్యాపార వివాదాలను వేగంగా పరిష్కరించడం, పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పించే ఉద్దేశంతో భారత ప్రభుత్వం ఎంఎస్ఎంఈడీ సవరణ బిల్లు--2026ను ప్రవేశపెట్టిందని జిల్లా పరిశ్రమల మేనేజర్ ఏ. కీర్తి కాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎంఈడీ సవరణ బిల్లు 2026 ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు పలు ముఖ్యమైన ప్రయోజనాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెట్టుబడి, వార్షిక వ్యాపార లావాదేవీల ఆధారంగా పరిశ్రమల వర్గీకరణతో పాటు, ఉద్యమ్ నమోదును ఉచితంగా, స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలుదారుల నుంచి చెల్లింపులు ఆలస్యం అయినప్పుడు తలెత్తే వివాదాలను ఆన్‌లైన్ మధ్యవర్తిత్వం, మధ్యవర్తిత్వ తీర్పు ప్రక్రియ ద్వారా వేగంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. దీంతో సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రావాల్సిన బకాయిలను త్వరగా పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆలస్యమైన చెల్లింపుల వివాదాలకు వేగవంతమైన పరిష్కారంమధ్యవర్తిత్వ తీర్పును రద్దు చేయాలని దాఖలైన కేసు ఆరు నెలలకు మించి పెండింగ్‌లో ఉన్న సందర్భంలో, తీర్పు ద్వారా నిర్ణయించిన మొత్తంలో కనీసం యాభై శాతం చెల్లించాలని న్యాయస్థానాలు ఆదేశించే అవకాశంఉంటుందని జిల్లా పరిశ్రమల మేనేజర్ తెలిపారు. అలాగే, మధ్యవర్తిత్వం ద్వారా కుదిరిన రాజీ ఒప్పందాలు, మధ్యవర్తిత్వ తీర్పులను భూ బకాయిల మాదిరిగా వసూలు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు చెల్లింపుల విషయంలో మరింత భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.వాణిజ్య బిల్లుల ద్వారా చెల్లింపులకు మరింత వేగం సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు సంబంధించిన వాణిజ్య బిల్లుల చెల్లింపులను వేగవంతం చేసి, వాటి నగదు లభ్యతను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు వాణిజ్య బిల్లుల ఎలక్ట్రానిక్ రాయితీ వ్యవస్థ ద్వారా చెల్లింపులను నిర్వహించే విధానం ప్రతిపాదించబడిందని ఏ. కీర్తి కాంత్ తెలిపారు. దీని ద్వారా పరిశ్రమలకు అవసరమైన నిర్వహణ మూలధనం అందుబాటులో ఉండటంతో పాటు, వ్యాపార కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సదుపాయ మండళ్ల ద్వారా కేసుల వేగవంతమైన పరిష్కారంఆలస్యమైన చెల్లింపులకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్రాలు ఒకటి కంటే ఎక్కువ సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల సదుపాయ మండళ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. చిన్నపాటి నేరాలను క్రిమినల్ కేసులుగా కాకుండా పౌర జరిమానాల ద్వారా పరిష్కరించే విధానం కూడా ప్రతిపాదించబడిందని వివరించారు. పెద్దపల్లి జిల్లాలోని సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలకు కొనుగోలుదారుల నుంచి చెల్లింపులు ఆలస్యమవుతున్నట్లయితే, సమస్య పరిష్కారం కోసం సూక్ష్మ , చిన్న పరిశ్రమల సదుపాయ మండలి, కరీంనగర్ ను ఆశ్రయించవచ్చని జిల్లా పరిశ్రమల మేనేజర్ ఏ. కీర్తి కాంత్ సూచించారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల యూనిట్లు తమ సంస్థలను ఉద్యమ్ నమోదుద్వారా నమోదు చేసుకోవడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సదుపాయాలు, విధానాలు మరియు వివాద పరిష్కార వ్యవస్థలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం**

ఎంఎస్ఎంఈడీ సవరణ బిల్లు--2026 ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల నియంత్రణ వ్యవస్థను మరింత సరళీకృతం చేయడం, సకాలంలో చెల్లింపులు అందేలా చూడడం, ఆలస్యమైన చెల్లింపుల వివాదాలను వేగంగా పరిష్కరించడం, నగదు లభ్యతను మెరుగుపరచడం వంటి చర్యలకు ప్రాధాన్యత లభిస్తుందని జిల్లా పరిశ్రమల మేనేజర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ పరిశ్రమలను మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా జిల్లాలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సకాలంలో చెల్లింపులు, వేగవంతమైన వివాదాల పరిష్కారం, సులభతరమైన వ్యాపార నిర్వహణకు ఎంఎస్ఎంఈడీ సవరణ బిల్లు--2026 దోహదపడుతుందని, జిల్లా పరిశ్రమల మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచాలి

-వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలి
-ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి.. డెంటల్ విభాగంలో నూతన విధానాలను ప్రారంభించాలి
-సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 11 ( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ, వైద్య సేవలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్యులు, ఇతర సిబ్బంది సమయపాలనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. డెంటల్ విభాగంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, నూతన విధానాలను ప్రారంభించి, ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి భవనం, వైద్య విభాగాలు, పరిసర ప్రాంతాలను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందేలా ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఆసుపత్రి షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల అద్దెను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇందుకు సంబంధించిన నోటీసులను వారం రోజుల్లోగా జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పెంచిన అద్దె మొత్తాన్ని వ్యాపారులు చెల్లించని పక్షంలో నిబంధనల ప్రకారం టర్మినేషన్ నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన సౌకర్యాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రదీప్‌కు ఎమ్మెల్యే సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన వరదవెల్లి గ్రామానికి చెందిన నీరటి ప్రదీప్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం క్యాంపు కార్యాలయంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు.



పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రదీప్‌కు సూచించారు.తనను బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించేందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి నీరటి ప్రదీప్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి ,ఆగస్టు 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీల స్థాయిలో అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సమగ్ర ప్రణాళిక, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026, ఇందిరమ్మ ఇళ్లు, జలసిరి కార్యక్రమాల అమలుపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సమగ్ర ప్రణాళిక:ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ, పచ్చదనం, విద్య, ఆరోగ్యం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక:గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ప్రజల అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి స్పష్టమైన లక్ష్యం, ప్రాధాన్యత, కాలపరిమితి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖల పథకాలను సమన్వయం చేసి గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026:గ్రామాల్లో తడి, పొడి చెత్తను ఇంటి స్థాయిలోనే వేరు చేసి సేకరించే విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు:అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంజూరైన ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా, ప్రతి దశలో పురోగతిని పరిశీలిస్తూ లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. జలసిరి కార్యక్రమం:ప్రతి చుక్క వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచే విధంగా జలసిరి కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నీటి వృథాను అరికట్టడం, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను శాఖల మధ్య సమన్వయంతో, పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. డిఆర్డిఓ దామోదర్ రెడ్డి. డిపిఓ మురళి. సీఈఓ చందర్. ఎంపీడీవోలు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

-ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 12 నోట్‌బుక్స్ చొప్పున పంపిణీ

-ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ రాయారావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఒక్కొక్కరికి 12 నోట్‌బుక్స్ చొప్పున పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ నోట్‌బుక్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యాభ్యాసంలో మరింతగా రాణించాలని సూచించారు. కళాశాలకు హాజరుకాని విద్యార్థులు సైతం కళాశాలకు వచ్చి తమకు కేటాయించిన నోట్‌బుక్స్‌ను తీసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులతో పాటు అధ్యాపక బృందం, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవులు కాపాడుతూ పోడు రైతులకు న్యాయం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య

మంగపేట,ఆగస్టు11(తెలంగాణ పత్రిక)



ములుగు జిల్లా నిమ్మగూడెం గ్రామంలోని ముసలమ్మ తోగు, తక్కెళ్లగూడెం ప్రాంతాల్లో పోడు భూముల సమస్యపై మంగళవారం స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి, అటవీ శాఖ అధికారులతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ నాయకుడు అయ్యోరి యానయ్య గుత్తి కోయలతో చర్చించారు.ఎన్నో ఏళ్లుగా పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు, రైతుల మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని యానయ్య కోరారు. కొత్తగా అడవులను నరికివేసి పోడు సాగు చేయవద్దని, ఇప్పటికే సాగు చేస్తున్న పాత పోడు భూముల్లోనే వ్యవసాయం కొనసాగించాలని రైతులకు సూచించారు.అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అదే సమయంలో పోడు రైతుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. రైతులు సాగు చేస్తున్న భూముల్లో అనవసరంగా జోక్యం చేసుకోవద్దని, ట్రెంచ్‌లు ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అటవీ శాఖ అధికారులను కోరారు.రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. అడవుల పరిరక్షణతో పాటు పోడు రైతుల జీవనోపాధికి రక్షణ కల్పిస్తూ రైతులు--అటవీ శాఖ మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పాలని యానయ్య పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇది కావాలంటే ఇంకా చిన్నగా, పత్రికలో ఒక కాలమ్‌కు సరిపోయేలా కూడా తయారు చేయగలను.

# అక్రమ కేసులతో మా గొంతు నొక్కలేరు

-సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో టీఆర్‌పీ నేతల ఘాటు వ్యాఖ్యలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, తెలంగాణ పత్రిక




అక్రమ కేసులు, బెదిరింపులతో తమ గొంతు నొక్కలేరని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని, జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దండు వినోద్‌పై నమోదైన కేసు, రైస్ మిల్లుల్లో సీఎంఆర్ బియ్యం వ్యవహారం తదితర అంశాలపై వారు తీవ్రస్థాయిలో స్పందించారు.దండు వినోద్‌పై కేసు పెట్టిన నీలం గురవయ్య నేపథ్యంపై రజిని పలు ఆరోపణలు చేశారు. కరీంనగర్‌కు చెందిన ఓ మహిళతో 2013 నుంచి సహజీవనం చేస్తూ, ఆమె వద్ద నుంచి సుమారు రూ.1.50 కోట్లు తీసుకుని మోసం చేశాడని ఆరోపించారు. బాధితురాలు న్యాయం కోసం వేములవాడ పోలీసులను ఆశ్రయించిన సమయంలో, ఓ ఎస్సై ఆమెను బెదిరించారని, హనీట్రాప్, బ్రోతల్ కేసులు పెడతామని హెచ్చరించారని రజిని ఆరోపించారు. నీలం గురవయ్య, నీలం అంజయ్య, ప్రభాకర్ శ్రీనిలతో కలిసి బాధితురాలిపై ఒత్తిడి తెచ్చి ఒప్పంద పత్రాలు రాయించుకున్నారని పేర్కొన్నారు.పోలీసుల నుంచి న్యాయం లభించకపోవడంతో బాధితురాలు హైదరాబాద్‌లోని తీన్మార్ మల్లన్న కార్యాలయాన్ని ఆశ్రయించిందని రజిని తెలిపారు. గురవయ్యకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే దండు వినోద్‌పై తప్పుడు కేసు పెట్టించారని ఆరోపించారు. వినోద్ డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలకు ఆధారాలు లేవని, మహిళలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

రైస్ మిల్లర్లకు టీఆర్‌పీ నేతల సవాల్

జిల్లాలోని రైస్ మిల్లర్ల వ్యవహారంపైనా రజిని తీవ్రంగా స్పందించారు. టీఆర్‌పీ నాయకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన మిల్లర్లు, తాము నిజంగా ఎవరికైనా డబ్బులు అడిగినట్లు నిరూపించాలని సవాల్ చేశారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆధారాలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో రైస్ మిల్లర్లు నెలకు ఎవరెవరికి ఎంత మొత్తంలో మామూళ్లు ఇస్తున్నారో బహిరంగంగా వెల్లడించగలరా? అని ప్రశ్నించారు. సీఎంఆర్ వ్యవహారాలపై చట్టబద్ధమైన సంస్థలతో విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మిల్లర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని విచారణలో తేలితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ బహిరంగంగా క్షమాపణ చెబుతుందని రజిని ప్రకటించారు. ఒకవేళ అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులు ఎలాంటి చర్యలకు సిద్ధంగా ఉన్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు.వీఆర్ఆర్ రైస్ మిల్‌పై విచారణ జరిపించాలి ఇటీవల బెయిల్‌పై విడుదలైన టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ మాట్లాడుతూ రైతులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించినందుకే తనపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. వానాకాలం పంటకు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా, వీఆర్ఆర్ రైస్ మిల్ నిర్వాహకులు కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని తాను గతంలోనే మీడియా సమక్షంలో ఆరోపించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీఎంఆర్ పేరుతో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం లేదా డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బాధ్యుల ఆస్తులను జప్తు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్ష చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.తాను ఎక్కడ ధర్నా చేస్తానో, ఎక్కడ మిల్లు సీజ్ చేయిస్తానోననే భయంతో తనపై నిఘా పెట్టించారని, ఇంట్లో ఉన్న సమయంలో సివిల్ దుస్తుల్లో వచ్చిన పోలీసులు తనను అరెస్ట్ చేశారని వినోద్ ఆరోపించారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ప్రజా సమస్యలు, రైతుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.తనపై నమోదైన కేసులో పోలీసులు చూపించిన రూ.50 వేల నగదుతో తనకు ఎలాంటి సంబంధం లేదని దండు వినోద్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు, రైతులు గమనించాలని ఆయన కోరారు.

# ఎస్సీ సెల్‌కు కొత్త నాయకత్వం.. నూతన నియామకాలు”

-పార్టీ బలోపేతమే లక్ష్యం.. ప్రజాసేవే పరమావధి

మంగపేట,ఆగస్టు11(తెలంగాణ పత్రిక)





జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఎస్సీ సెల్ నాయకులకు రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా బసారికారి హరికృష్ణ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా పల్లికొండ యాదగిరి, మైప లాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏంపెల్లి వీరస్వామి, జిల్లా కార్యదర్శిగా మూగల చంటి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పదవులు కల్పించిన మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేసి గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ములుగు నియోజకవర్గం 100 శాతం పూర్తి

-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్టు 11:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ములుగు నియోజకవర్గంలో ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్ ప్రక్రియను ములుగు నియోజకవర్గంలో నూరు శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. ములుగు నియోజకవర్గంలో మొత్తం 2,36,970 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,09,128 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 88.25 శాతంగా ఉందని పేర్కొన్నారు. మిగిలిన 27,842 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 8,354 మంది మరణించిన వారు, 4,015 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 14,207 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 1,219 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని వెల్లడించారు. అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 11.75 శాతంగా ఉందన్నారు.



డిజిటలైజేషన్ పూర్తయిన 88.25 శాతం, వివిధ కారణాలతో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన 11.75 శాతం కలిపి ములుగు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# ఏటూరునాగారంలో శ్రీరామహృదయ కలశం ఊరేగింపు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్టు 11:

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరామ హృదయ కలశం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు కలాశాన్ని తాకి నమస్కరించుకునే అవకాశం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన సన్నిది నుంచి కలశాన్ని తీసుకువచ్చినట్లు రామాలయ కమిటీ చైర్మన్‌అలువాల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని పురవీదుల్లో ఈకలశాన్ని ఊరేగింపుగా జై శ్రీరామ్... జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భజనలు చేశారు. దీంతో అనేక మంది భక్తులు తరలివచ్చి





కలశాన్ని దర్శించుకున్నారు. లోక కల్యాణం, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఊరేగింపు అనంతరం మళ్లీ ఈ కలశాన్ని స్వామివారి సన్నిదికి పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, కోశాధికారి దీన బాంధవస్వామి, అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్రావు శర్మ, పర్వతాల కుదురుపాక ప్రవీణ్, జూపాక పవన్, వద్ది నరేష్, సుంకరి ప్రవీణ్, ఇంద్రాసింగ్, గుంత రమేష్, ఉట్నూరి రాజు, నూతి రమేష్ పాల్గొన్నారు.

# మాల మృతవీరులను స్మరించుకుందాం -- ఎస్సీ వర్గీకరణ రద్దుకై ఉద్యమిద్దాం

-మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీర్ పిలుపు

-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధమనకాండలో మృతిచెందిన మాల మృతవీరుల త్యాగం ఏనాటికి వృధా కాదు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 11

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజవీర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎస్సీలను వర్గీకరణ చేయడం రాజ్యాంగపరంగా, చట్టబద్ధంగా వ్యతిరేకమని, దళితులను విడదీయరాదని, ఎస్సీల ఐక్యత దెబ్బతింటుందని మాల మహానాడు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాలలపై కర్కశంగా




ప్రవర్తించి లాటి ఛార్జ్ చేయడం వల్ల 1997 ఆగస్టు 11న పాసంగి శేషయ్య, గోపతోటే నారాయణ అనే మాల యువకులు మృతి చెందారని ఆ మృతి మాల సమాజానికి తీరని లోటని అన్నారు. మాలలు ప్రభుత్వం చేసిన అన్యాయంపై నిరసన తెలియజేస్తే అప్పటి ముఖ్యమంత్రి మాదిగ కులకు అండగా ఉండి, మాలలను చిత్రహింసలకు గురి చేశారని దుయ్యబట్టారు. 1991 ఆగస్టు 11 మాలల మృత వీరుల దినోత్సవం గా మాల మహానాడు నిర్వహిస్తుందని రాజ్ వీర్ తెలిపారు నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాలలకు ఏ విధంగా అయితే అన్యాయం చేసిందో అదే రీతిలో నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలకు ఆన్యాయం చేస్తుందని వారు వాపోయారు. వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మాలలు మాలమృతవీరుల త్యాగాలను గుర్తుంచుకోండి. మాలలకు ఆన్యాయం చేస్తున్న ప్రభుత్వాలపై ధ్వజమెత్తాలని పిలుపునిచ్చారు

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో బోనాల సందడి!!

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిన విద్యార్థులు

-పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 11

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తూ మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ సందడితో కళకళలాడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి ఉపాధ్యాయులు పంతుల వారి పద్మజ చేపూరి కిషన్ దేవరాజ్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ





సంస్కృతిలో దాని ప్రాధాన్యత, ఆధ్యాత్మికతతో పాటు సామాజికంగా ఈ పండుగకు ఉన్న ప్రత్యేకతను విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. పండుగకు సంబంధించిన విశేషాలను తెలుసుకోవడంతో పాటు సంప్రదాయాల పట్ల తమకున్న అభిమానం, ఆసక్తిని విద్యార్థులు చాటుకున్నారు. వేడుకల్లో సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు పోతురాజులుగా చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజుల వేషధారణలో చిన్నారుల నృత్యాలు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ఆసక్తిగా తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు చిన్ననాటి నుంచే పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ద్వారా భావితరాలకు మన వారసత్వాన్ని చేరవేయవచ్చున్నారు అందులో భాగంగానే పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు బోనాల పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, తెలంగాణ పత్రిక

జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, గ్రౌండ్ తదితర ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వ యంతో పూర్తి చేయాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో





ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా స్టాళ్లలో ప్రదర్శించాలని సూచించారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు. జిల్లాకు చెందిన ప్రముఖులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ప్రభుత్వ శాఖ తమ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయి వేడుకలకు అధికారులు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వేడుకల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు అవసరమైన మేర తాగునీటి వసతి ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో ఆరు కిలోల గంజాయి స్వాధీనం

కామారెడ్డి, ఆగస్టు 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రైలులో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని కామారెడ్డి రైల్వే స్టేషన్లో దాడి చేసి పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది, రైల్వే పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాగవల్లి ఎక్స్ ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహించారు. సంబల్ పూర్ నుండి నాందేడ్ వెళ్తున్న నాగవల్లి ఎక్స్ ప్రెస్ రైలులో దాడులు నిర్వహించగా 6 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. కానీ నిందుతులు ఎవరూ పట్టుబడులేరు. నిందితుల కోసం గాలింపు కొనసాగుతుందని ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, డీటీఎఫ్ సీఐ సుందల్ సింగ్, ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస రావు, శరత్ కుమార్, ట్రైనీ ఎస్సైలు అనిల్, మధు, సిబ్బంది జాన్, ఫరీద్, అమృత్ రెడ్డి, శంకర్, పవన్, నర్సింలు, శరత్, దినేష్, రాజు, రాజు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలు పండించాలి

– జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):





ఎల్ నినో వర్షాభావ పరిస్థితులలో జిల్లా రైతులు ఆరుతడి పంటలను పండించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా కమిటీ సమావేశంలో సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితిలో ఏర్పడి జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులలో కొత్తగా నీరు చేరలేదని అన్నారు. మళ్లీ వర్షాకాలం వరకు వర్షాలు పడే సూచనలు లేదని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఇప్పుడు ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీరు అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆదేశాల మేరకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీటి అవసరాలకు అట్టి పెట్టడం జరిగిందని అన్నారు. కావున జిల్లాలో సాగునీరు లేదు కాబట్టి రైతులు వరి పంట పండించరాదని అన్నారు. గత సంవత్సరం 4.82 లక్షల ఎకరాలలో పంట వేయగా వాటిలో 3.68 లక్షల ఎకరాలలో కేవలం వరి పంట పండించడం జరిగిందని అన్నారు. 5 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యానికి ప్రభుత్వం 1200 కోట్లు పైన చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల గురించి రైతులకు వివిధ రకాలుగా అవగాహన కలిగించడం మూలంగా ఈ సంవత్సరం ఇప్పటికీ 70,000 ఎకరాల్లో పంట మార్పిడి జరిగి కందులు, పెసర్లు, మినుములు, చిరుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను వేశారని తెలిపారు. ఆగస్టు 15 తర్వాత ఆముదము, పత్తి , నూనె గింజల పంటలను పండించవచ్చని ఆరుతడి పంటలను పండించాలని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షాలు కురిస్తే సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటిని విడుదల చేయడానికి నీటిపారుదల శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ వర్షాబావ పరిస్థితులలో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రాజెక్టుల ద్వారా నీటిని వదిలితే గూడవల్లి, హల్దివాగులో చెక్ డ్యామ్ లను నింపితే రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితిలో ఉన్నాయని ఆమేరకు ఆలోచించాలని సూచించారు. ఈ సందర్భంగా సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పంపించిన లేఖను జిల్లా కలెక్టర్ చదివి వినిపించారు. ఈ లేఖలో గోదావరి నది నుండి నీరు వృధా పోకుండా లిఫ్ట్ చేసి ప్రాజెక్టులను నింపి రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని అదే విధంగా భూగర్భ జలాలను పెంచేలా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా గజ్వేల్ సర్కిల్ చీఫ్ ఇంజనీర్ శివధర్మతేజ జిల్లాలో గల అన్నపూర్ణ సాగర్ 3.50 టీఎంసీలకు గాను 1.51 టీఎంసీల నీరు ఉండదని వాటిలో 0.32 డెత్ స్టోరేజ్ ఫోన్ 1.19 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, రంగనాయక సాగర్ 3.00 టీఎంసీలకు గాను 0.99 టీఎంసీ నీరు ఉందని వాటిలో డెత్ స్టోరేజ్ 0.17 టీఎంసీలు పోను. 0.82 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, మల్లన్న సాగర్ 50 టీఎంసీలకు గాను 13.86 టీఎంసీల నీరు ఉందని దానిలో 9.37 టీఎంసీల నీరు డెత్ స్టోరేజ్ పోను 4.12 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, కొండపోచమ్మ సాగర్ టీఎంసీలకు గాను 15.00 టీఎంసీలకు గాను 6.31 టీఎంసీల నీరు ఉందని దానిలో 2.20 టీఎంసీల నీరు డెత్ స్టోరేజ్ పోను 4.11 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, శనిగరం ప్రాజెక్టు 1.09 టీఎంసీలకు గాను 0.46 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అందుబాటులో ఉన్న నీటిని కేవలం త్రాగునీరు అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని రాష్ట్రప్రభుత్వం సూచించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సర్కిల్ సీఈ సత్యనారాయణ రెడ్డి, సిద్దిపేట, గజ్వేల్, కరీంనగర్ సర్కిల్ ల ఎస్ఇలు సూర్యకిరణ్, లక్ష్మణ్ పల్లంరాజు,డిస్టిక్ ఇరిగేషన్ ఆఫీసర్ నాగరాజు, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్టీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

**-గట్ల మల్యాల గ్రామంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు**



**నంగునూరు, ఆగస్టు 11(తెలంగాణ పత్రిక):**
గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి శివరంజని సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామాన్ని మండల ప్రత్యేక అధికారి శివరంజని, ఎంపీడీవో ప్రభాకర్ రావు కలిసి సందర్శించి వివిధ ప్రభుత్వ సంస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రంతో పాటు గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించారు. ఆయా కేంద్రాల్లో అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పాఠశాలను సందర్శించిన అధికారులు విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు తదితర అంశాలపై ఆరా తీశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. అలాగే గ్రామంలోని వైద్య సేవలను పరిశీలించి ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. ఈ పర్యటనలో సర్పంచ్ ఇంగ నరేశ్, ఉన్నత, ప్రాథమిక, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాదాసి రమేశ్, శాద వీరారెడ్డి, వైద్యాధికారి, వసతి గృహ వార్డెన్, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్, బాగా ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అధికారులు గ్రామంలోని వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో కారోబార్ కృష్ణ మృతి బాధాకరం

**-అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**

**పాపన్నపేట,ఆగస్టు 11:(తెలంగాణ పత్రిక)**
పాపన్నపేట గ్రామపంచాయతీలో కారోబారుగా విధులు నిర్వహిస్తున్న ఆకుల కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో కృష్ణ మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం పాపన్నపేట గ్రామానికి చేరుకుని కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కృష్ణ భార్యను ఓదార్చి,కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు. కృష్ణకు కేవలం తొమ్మిది నెలల పాప ఉండటాన్ని చూసి ఎత్తుకొని పద్మాదేవేందర్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురై కంట కన్నీరుపెట్టారు. ఆయన



సోదరులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, భాస్కర్ ల ను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలు పూర్తి అయ్యేంతవరకు పద్మా దేవేందర్ రెడ్డి. నాయకులతో కలిసి అక్కడే ఉన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కృష్ణ మృతిచెందడం ఎంతో బాధాకరమన్నారు. తొమ్మిది నెలల చిన్నారిని చూసి తన మనసు కలచివేసిందని,కుటుంబ సభ్యుల బాధను తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.కృష్ణ భార్య, కుటుంబ సభ్యులకు ఈ



విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని,శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్ రెడ్డి,జిల్లా నాయకులు సోములు,మాజీ సర్పంచ్ లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి,నాయకులు కాశీనాథ్ రావు,ఉప్పరి వెంకటేశం,రంగంపేట శ్రీనివాస్ తో పాటు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ కారోబార్ కృష్ణ కుటుంబానికి అండగా ఉంటా

**-రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసిన**
**-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

**పాపన్నపేట,ఆగస్టు11:(తెలంగాణ పత్రిక)**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ కారొభార్ ఆకుల కృష్ణ కుటుంబానికి తాను అపద సమయంలో అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. మంగళవారం కృష్ణ స్వగ్రామానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని,చిన్న వయసులోనే కుటుంబానికి దూరం కావడం బాధాకరమన్నారు.కృష్ణ కుటుంబం ఒంటరిది కాదని,కష్టకాలంలో వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఈ సందర్భంగా రూ.2లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అవుట్ సోర్సింగ్ కింద



ఉద్యోగంకల్పిస్తానని, ఎలాంటి అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే,సహాయం చేసేందుకు ముందుంటానని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులుమాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, భాస్కర్ లకు ధైర్యం కోల్పోకుండా మనోధైర్యంతో ఉండాలని సూచించారు.కృష్ణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుర్తివాడ మాజీ సర్పంచ్ రామాగౌడ్ ప్రమాదవ శాత్తూ ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి వెన్నుముకపై బలమైన గాయాలు కావడంతో నడవలేని పరిస్థితి నెలకొందని తెలుసుకున్న అయన రామగౌడ్ సహోదరి ఇంటివద్ద ఉంటున్నారని తెలుసుకుని పరామర్శించారు.ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు.అయన వెంట పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పి.ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశం,సర్పంచులు శ్రీధర్,శ్రీనివాస్,శేఖర్, శ్రీశైలం అప్ప,యాదగిరి, నాయకులు శ్రీకాంత్ అప్ప, నిట్టలాక్షప్ప,బాపురెడ్డి, దోసని సంగమేశ్వర, ముశెట్టి కిష్టయ్య,కుర్తివాడ ప్రసాద్ గౌడ్, సత్యనారాయణ, ఎండీ. ఖలీం, ఎండీ.అబెద్, సంతోష్ రెడ్డి,కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సూత్రధారులు, పాత్రధారులు ఎవరైనా వదలొద్దు

**-హత్య రాజకీయాలను సహించం: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, తెలంగాణ పత్రిక**
సిరిసిల్ల పట్టణంలో జరిగిన వెంగళ వెంకటేశం హత్య ఘటనలో సూత్రధారులు, పాత్రధారులు, కుట్రదారులు ఎవరైనా సరే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పోలీసులను డిమాండ్ చేశారు. హత్య ఘటనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ.. వెంకటేశం హత్య అత్యంత తీవ్రమైన ఘటన అని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు కలిసి కుట్రకు పాల్పడి వెంకటేశాన్ని హత్య చేసి, ఆ నేరాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించే ప్రయత్నం చేశారనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.కేవలం హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారినే కాకుండా.. హత్యకు ప్రణాళిక రచించినవారు,సహకరించినవారు,



ప్రోత్సహించినవారు, తెరవెనుక ఉండి వ్యవహారం నడిపించినవారి పాత్రను కూడా దర్యాప్తులో వెలికితీయాలని అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పోలీసులపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తోట ఆగయ్య అన్నారు. కేసులోని ప్రతి కోణాన్ని పోలీసులు పరిశీలించి హంతకులు, కుట్రదారులు, వ్యూహకర్తలు ఎవరైనా సరే చట్టం ముందు నిలబెట్టాలని కోరారు. వెంకటేశం హత్య ఘటనను రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఒక నిండు ప్రాణం బలైందని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. వెంకటేశం మృతి ఘటనపై తొలుత అనుమానాలు నెలకొనగా, పోలీసులు దర్యాప్తు చేసి అది హత్యగా నిర్ధారించారని తెలిపారు. ఈ కేసు వెనుక ఎంతమంది ఉన్నా వారందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారని పేర్కొన్న ఆయన.. ప్రస్తుతం జరిగిన ఘటనలో కూడా రాజకీయ కోణాలను పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేశం హత్య కేసును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్పీ, డీఎస్పీ, సీఐలను కోరారు. ప్రత్యక్ష నిందితులతో పాటు తెరవెనుక ఉన్న వ్యక్తుల పాత్రను కూడా వెలికితీసి, ఒక్క నిందితుడిని కూడా వదలకుండా దర్యాప్తు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే కమల్ రాజు చిల్లర రాజకీయాలు

**-మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తీవ్ర ఆగ్రహం**
**-కాంగ్రెస్ హయాంలోనే శరవేగంగా అభివృద్ధి.**
**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే తరిమి కొడతారు**

**మధిర తెలంగాణ పత్రిక ఆగస్టు 11:**
మధిర పట్టణంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో జరుగుతున్న చారిత్రాత్మక అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే చిల్లర రాజకీయాలకు ఒడిగడుతున్నారని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తీవ్రంగా ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ నిర్వహించిన ధర్నా, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేసిన నిరాధార ఆరోపణలను మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ స్థానిక ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆమె ఘాటుగా ఖండించారు. పేదల పొట్టగొట్టిన బిఆర్ఎస్ నాయకులా నీతులు మాట్లాడేది గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మధిర పట్టణాన్ని పూర్తిగా ధ్వంసం చేసింది మీ ఆక్రమణల ప్రభుత్వం కాదా అభివృద్ధి పేరుతో పేద ప్రజల పొట్టగొట్టి,వారి వ్యాపార డబ్బాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసిన చరిత్ర కమల్ రాజుకు గుర్తులేదా కోట్లాది రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం తప్ప,ఆ నిధుల్లో కమీషన్లు దండుకుని ఏ ఒక్క పనీ పూర్తి



చేయకుండా జేబులు నింపుకున్నది నిజం కాదాఅని మండిపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల విస్తరణ, బైపాస్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయి సాంకేతిక సూచనలు,నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఏ వ్యాపారికైనా, భవన యజమానికైనా ఇబ్బంది కలిగించే ఉద్దేశం మున్సిపాలిటీకి లేదని,50 అడుగుల రోడ్డు విషయంలో నిబంధనలు ఉల్లంఘించామని ఆరోపిస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ ఉల్లంఘన జరిగిందో ఆధారాలతో చూపించాలని సవాల్ విసిరారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, భూగర్భ విద్యుత్ లైన్ల వంటి భారీ ప్రాజెక్టులు పట్టణ భవిష్యత్తు కోసం చేపడుతున్న శ్రేయోదాయక పనులని తెలిపారు.కేబుల్స్ నాసిరకమని ఆరోపిస్తున్న కమల్ రాజుకు సవాల్ విసురుతున్నామని, ఏ కేబుల్ నాసిరకమో ఆధారాలతో నిరూపిస్తే తక్షణమే చర్యలు తీసుకోవడానికి పాలకవర్గం సిద్ధంగా ఉందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిధులు తెస్తుంటే,కమీషన్లంటూ చౌకబారు ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు దోర్నాల శిరీష, బెజ్జం రాజు, మోదుగు నాగలక్ష్మి, శ్రీపాలశెట్టి వెంకట్రావు, నగరికంటి రాజేశ్వరి, ములకలపల్లి వినయ్ కుమార్, ధారా నాగార్జున పాల్గొని తీవ్రంగా ఖండించినారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫామ్స్ ఎక్కడ?

-పాత యూనిఫామ్‌లతోనే పంద్రాగస్టు వేడుకలా?
-'ఒకే రాష్ట్రం.. ఒకే యూనిఫామ్' హామీ ఏమైంది?
-ఆగస్టు 15లోపు విద్యార్థులకు కొత్త యూనిఫామ్స్ అందించాలి: డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా.. ఆచరణలో మాత్రం కనిపించడం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ విమర్శించారు. 2026--27 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి కొత్త యూనిఫామ్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు కొత్త యూనిఫామ్స్ అందలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా గాంతుల మహేష్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందించిన యూనిఫామ్స్ నాణ్యత సరిగా లేదని పేర్కొంటూ, ఈ విద్యా సంవత్సరం నుంచి యూనిఫామ్ రంగును మార్చి 'ఒకే పాఠశాల.. ఒకే యూనిఫామ్' విధానాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే పాఠశాలలు ప్రారంభమై దాదాపు రెండు నెలలు పూర్తయినా యూనిఫామ్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రకటించిందన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తారని చెప్పడంతో పాటు, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు మాత్రమే అందాయని, యూనిఫామ్స్ మాత్రం అందలేదని విమర్శించారు."పంద్రాగస్టు వేడుకల్లోనైనా విద్యార్థులు కొత్త యూనిఫామ్‌లతో పాల్గొంటారా? లేక పాత యూనిఫామ్‌లతోనే వేడుకలు జరుపుకోవాలా?" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 26 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో యూనిఫామ్స్ అందకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా 21 రకాల వస్తువులతో కూడిన కిట్‌ను అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అయితే ఇప్పటివరకు ఆ కిట్‌లను ఎందుకు అందించలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమస్యలే కాకుండా కళాశాల విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యాన్ని వీడి విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని, ఆగస్టు 15లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కొత్త యూనిఫామ్స్ అందేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని గాంతుల మహేష్ కోరారు.

## అంబేద్కర్ యువజన మాదిగ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి బోనాలు

-భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు
-శివసత్తుల పూనకాలు
-దప్పుచప్పుళ్లతో వైభవంగా ఊరేగింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 11





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలను అంబేద్కర్ యువజన మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహంకాళి తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలను నెత్తిన ఎత్తుకున్న మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక అలంకరణలతో ఆలయానికి తరలివచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శివసత్తుల పూనకాలు, దప్పుచప్పుళ్ల తో మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన మాదిగ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మహంకాళి అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన మాదిగ సంఘం సభ్యులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో డైరెక్టర్ (పిడపి) ఆధ్వర్యంలో ఏరియా రివ్యూ సమావేశం







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 11

మంగళవారం న సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్ (పిడపి) కె .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సీ.హెచ్. వెంకటరమణను డైరెక్టర్ (పిడపి) శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని గనుల వారీగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ప్రాజెక్టుల పురోగతి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు నాణ్యత, రవాణా, యంత్రాల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ విభాగాల పురోగతిని డైరెక్టర్ (పిడపి)కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పిడపి) కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు గనుల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని సూచించారు. కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సింగరేణి సంస్థ లక్ష్యాల సాధనకు సమష్టి కృషితో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పిడపి) కె .వెంకటేశ్వర్లు తో పాటు ఏరియా జీఎం సీ.హెచ్. వెంకటరమణ, ఎస్.ఓ టు జీఎం ఎం. గోవిందరావు, ఏజెంట్ పీవీకే రామ్ భరోస్ మహతో, ఫైనాన్స్ (ఏజిఎం) బిబత్స, ,ఏజీఎం (సివిల్)రామకృష్ణ , డిజిఎం (ఐఈడి) యోహాన్, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవాణి పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, ఆగస్టు 11 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీవాణి పాఠశాలలో మంగళవారం పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.పాఠశాల ఆవరణ మొత్తం బోనాల పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్ పాల్గొన్నారు, ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, స్వర్ణ, రవళి, స్వప్న, రేణుక, బాబు, కరుణ, శ్రీలత, శ్రీకాంత్, ఆకాంక్ష, ఇన్షిరా, ప్రతిభ, అనిత, రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిత తనిఖీ

-ఆళ్లపల్లి ప్రాంజ లో రికార్డులు, పరిశుభ్రత,మందుల నిల్వల పరిశీలన




ఆళ్లపల్లి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)

మండలంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఈరోజు అల్లపల్లి ప్రాథమి క ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి,వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది హాజరు పుస్తకంతో పాటు అన్ని ముఖ్యమైన రికార్డులను కూలంకషంగా పరిశీలించారు.ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా వైద్యాధికారి,ఆవరణను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం మందుల గదిలో మందుల నిల్వలను తనిఖీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దోమల ద్వారా వ్యాపించే మరియు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఆ తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ ప్రతాప్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గోపిలాల్,ఆరోగ్య విద్యాధికారి టి.రమాదేవి,ఆరోగ్య విద్యా అధికారి రామకృష్ణ,బహుళార్థ సాధక ఆరోగ్య కార్యకర్తలు,జూనియర్ సహాయకుడు,సహాయక నర్సు ప్రసూతి కార్యకర్తలు,ఆరోగ్య సహాయకులు,ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు,ఫార్మసిస్ట్,ఆర్థిక నిర్వాహక అధికారి తో పాటు కేంద్రంలోని ఇతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



## ఆషాఢ మాసంలో మెహందీ సందడి మెహందీ వేడుకలతో పాఠశాలలో సందడి









-విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ వెల్దుర్తి
-ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఉపాధ్యాయులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో మెహందీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ సందడిగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు అందమైన మెహందీ డిజైన్లను వేసుకుంటూ ఆనందంగా గడిపారు. సంప్రదాయ కళలు, భారతీయ సంస్కృతి పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి సృజనాత్మకతకు పదును పెట్టడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. తరగతి గదిలో విద్యాబోధనతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, పరస్పర స్నేహభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్చన, అమూల్య, నవనీత, సునీత, జయసుధ, వానిశ్రీ, ప్రశాంతి, రాధిక, ప్రియదర్శిని తదితరులతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

-ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి.
-మద్దుల వెంకట రాంబాబు
-జిల్లా యువ అధికారి,
-మేరా యువ భారత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 11

నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. సమాజం వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు. వారం రోజుల పాటు 6వ బెటాలియన్ టీజీఎస్పీ చాతకొండ, భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే ఈ శిక్షణ శిబిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుందని తెలిపారు.

**దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు:-**

1. ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్స్ ప్రూఫ్ లో ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వారై ఉండాలి.
2. వయస్సు 18 - 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.
3. విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
4. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి.
5. దరఖాస్తుకు ఈ నెల 25 చివరి తేది.

గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాల కోసం పాత బస్ స్టాండ్ సమీపంలోని మై భారత్ కార్యాలయంలో ( నెహ్రూ యువకేంద్రం) సంప్రదించగలరు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కామారెడ్డి ,ఆగస్టు 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో మంగళవారం స్థానిక కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు తమ కూతురు వివాహాలు చేసినప్పుడు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగి ఆపరేషన్లు జరిగినా అత్యవసర ఆరోగ్య చికిత్సలకు సైతం సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని ఇప్పించుటకు తన కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇందుకోసం తన సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు. మంగళవారం పాల్వంచ, మాచారెడ్డి, బిబిపేట, బిక్కనూర్, రాజంపేట, దోమకొండ, మండల కేంద్రాలలో గల రైతు వేదికలలో లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తాసిల్దారులు ఆర్ ఐ లు విఆర్వోలు అధికారులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్పిజి గ్యాస్ తీసుకునే వినియోగదారులు ఈ-కేవైసి చేపించుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 11



కేంద్ర ప్రభుత్వ రంగ ఎల్పిజి సరఫరా కంపెనీలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ల ఇ-కేవైసీని పూర్తి చేయడం తప్పనిసరి అని పేర్కొంటూ నోటీసులు జారీ చేసిన నేపథ్యం లో సింగరేణి సూపర్ బజార్ (ఎస్ సి సి సి స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్పిజి గ్యాస్ తీసుకునే వినియోగదారులు అందరూ కూడా ఇ-కేవైసీని పూర్తి చేయాలని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ డ పిఎం జి.వి.కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. కావున సింగరేణి సూపర్ బజార్ (ఎస్ సి సి సి స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ , ఎల్పిజి సరఫరాకు సంబంధించిన ఇ-కెవైసి ప్రక్రియను 16 ఆగస్టు, 2026 లోగా పూర్తి చేయాలని కోరడమైనది. ఇందుకోసం వారు వెంటనే సింగరేణి సూపర్ బజార్ అధికారులను సంప్రదించడం ద్వారా గానీ, లేదా పైన పేర్కొన్న గ్యాస్ సరఫరా కంపెనీల అధికారిక యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అప్‌డేట్ చేసుకోవడం ద్వారా గానీ అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు.

# నాయి బ్రాహ్మణుల హక్కుల కోసం ఐక్య పోరాటం





-ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్లు కేటాయించాలి
-సెలూన్ షాపులకు విద్యుత్ రాయితీ బకాయిలు వెంటనే చెల్లించాలి
-నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా సమావేశంలో నాయకుల డిమాండ్

కొత్తగూడెం: ఆగస్టు 11 (. తెలంగాణ పత్రిక )

నాయి బ్రాహ్మణుల హక్కుల సాధన, సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయం శేషగిరి భవన్‌లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా సమావేశం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర నాయకులు, జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల ప్రతినిధులు, నియోజకవర్గ, డివిజన్ కమిటీ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు, వందలాది మంది సభ్యులు హాజరయ్యారు. జిల్లాలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, సెలూన్ వృత్తి అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఐకమత్యంతో హక్కుల సాధనకు పోరాడాలి జిల్లా గౌరవ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులందరూ ఐకమత్యంతో తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల పట్ల వివక్ష చూపుతోందని వారు ఆరోపించారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే నాయి బ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధి కోసం కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సెలూన్ షాపులకు విద్యుత్ రాయితీ అమలు చేయాలి నాయి బ్రాహ్మణుల ప్రధాన జీవనాధారమైన సెలూన్ వృత్తిని ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు కోరారు. సెలూన్ షాపులకు ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ రాయితీకి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొత్తగా సెలూన్ షాపులు ఏర్పాటు చేసుకునే నాయి బ్రాహ్మణులకు విద్యుత్ సౌకర్యంతో పాటు సబ్సిడీ కల్పించాలని కోరారు. పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్, మండల, జిల్లా పరిషత్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా సెలూన్ షాపులను కేటాయించాలని అన్నారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోలను పకడ్బందీగా అమలు చేస్తూ సెలూన్ షాపులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలి ఇళ్లు లేని నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని నాయకులు కోరారు. నాయి బ్రాహ్మణ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయంగా కూడా నాయి బ్రాహ్మణులు అభివృద్ధి చెందేందుకు స్థానిక సంస్థల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మండలాలు, జిల్లా స్థాయిలో నాయి బ్రాహ్మణులకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సంఘాన్ని బలోపేతం చేయాలి సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు సమైక్య ంగా ఉద్యమించాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడిపైనా ఉందని పేర్కొన్నారు. సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆర్థికంగా స్థిరంగా ఉన్న పెద్దలు, జాతి పెద్దలు తమ ఉదారతను చాటుకుని విరాళాలు అందించాలని కోరారు. సంఘం ఆర్థికంగా, సంస్థాగతంగా బలపడితేనే నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అవమానిస్తే చట్టపరంగా పోరాడాలి సమాజంలో సంఖ్యాపరంగా తక్కువగా ఉన్న నాయి బ్రాహ్మణులను ఎవరైనా కులం పేరుతో అవమానకరంగా దూషించినట్లయితే నిశ్శబ్దంగా ఉండకుండా చట్టపరంగా పోరాడాలని నాయకులు సూచించారు. ప్రభుత్వం పేర్కొన్న నిబంధనల ప్రకారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని, ప్రతి ఒక్కరూ తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాయిష్టాలను గుర్తించి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్య ద్వారానే నాయి బ్రాహ్మణ కుటుంబాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సంఘ బలోపేతానికి కృషి చేయాలి: కోశాధికారి జిల్లా కోశాధికారి ముక్తేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు భాగస్వామ్యం కావాలని, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని అన్నారు. కొత్తగూడెం మండల కమిటీ నియామకం సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ మండల, డివిజన్, జిల్లా కమిటీలకు ఎన్నికైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా కొత్తగూడెం మండల అధ్యక్షులుగా జనగామ వంశీ, ప్రధాన కార్యదర్శిగా కురిమెళ్ళ వేణు నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జనగామ వంశీ, కురిమెళ్ళ వేణు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం మండల పరిధిలో నాయి బ్రాహ్మణులను ఐక్యంగా సమీకరించి సంఘాన్ని బలోపేతం చేస్తామని, నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఘనంగా జరిగిన సమావేశం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అరసవిల్లి వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉబ్బనపల్లి కాశయ్య, కురిమెళ్ళ శంకర్, రాష్ట్ర సీనియర్ నాయకులు గుడివాడ వీరభద్రం, రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు, రాచకొండ శ్రీనివాస్, మంతెన రాఘవులు, ధనాల కొండయ్య, గండేటి సూర్యనారాయణ, జంపాల సారంగపాణి, జిల్లా కోశాధికారి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సమావేశ నిర్వాహకులు, ఆహ్వాన సంఘం తరఫున చుంచుపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కడియాల శ్రీనివాస్, మందల కనకరాజు, కడియాల లాలయ్య, సిద్దు, ఉప్పర్ల నవీన్, రవి తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది నాయి బ్రాహ్మణులు సమావేశంలో పాల్గొని సంఘం ఐక్యతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నాయి బ్రాహ్మణుల హక్కుల సాధన, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం భవిష్యత్‌లో మరింత ఐక్యంగా ఉద్యమించాలని సమావేశం పిలుపునిచ్చింది.





# భిక్కనూరులో ఘనంగా సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

కామారెడ్డి ,ఆగస్టు 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాభిక్నూర్ మండల కేంద్రంలో తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి జన్మదినం మంగళవారం ఎస్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎస్.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భిక్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం భిక్నూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎస్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొని సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవే లక్ష్యంగా.. ప్రజలే బలంగా ముందుకు సాగుతున్న సుభాష్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జన్మదిన వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని పలువురు అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని ఎస్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల ఎస్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు. పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143